నేడు ఖమ్మంలో భట్టి పర్యటన



ఖమ్మం అర్బన్ అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శుక్రవారం ఖమ్మంలో పర్యటించనున్నారు. ఉదయం 7.30కి హైదరాబాద్ నుంచి బయలుదేరి 10.30కి ఖమ్మానికి చేరుకుంటారు. అధికారులు, పార్టీ నాయకులు, కార్యకర్తలను కలుసుకుంటారు. 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ శాఖపై సమీక్ష సమావేశం నిర్వహిస్తారు. 2.30 నుంచి 5.30 గంటల వరు స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో పాల్గొంటారు. సాయంత్రం 5.30కి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణమవుతారు.


ఆర్టీఏ శాఖ నిర్లక్ష్యం

- బస్సు నెంబరుతో తిరుగుతున్న లారీ
- కూసుమంచి స్కూల్ బస్సుకు ఉన్న నెంబర్.. మెదక్‌లో లారీకి
- ఓవర్ లోడ్‌తో వెళుతూ ట్రాఫిక్ ఉల్లంఘనతో వెలుగులోకి..

4



మెదక్ పోలీసులు పంపిన నోటీసులో కనిపిస్తున్న లారీ



ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఖమ్మం
3
శుక్రవారం 17 అక్టోబరు 2025

16న కమ్మ సంఘం

వన సమారాధన

- నగరంలోని చెరుకూరివారి తోటలో నిర్వహణ
- హాజరు కానున్న మంత్రి తుమ్మల, ఇతర ప్రముఖులు
- కమ్మ మహాజన సంఘ నాయకుల వెల్లడి

5

రామాలయంలో

కార్తీక మాసోత్సవాలివే..

- సత్యనారాయణస్వామి వ్రతాల నిర్వహణ
- 2న క్షీరాబ్ధి ద్వాదశి, 10న శ్రీరామ పునర్వసుదీక్ష
- 16న గోదావరి నదీ హారతి

భద్రాచలం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : కార్తీకమాసాన్ని పురస్కరించుకొని భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ప్రత్యేక ఉత్సవాలను నిర్వహించనున్నారు. ప్రతీ శని, ఆది, సోమవారాలతో పాటు రెండు ఏకాదశులు, ద్వాదశులు, పూర్ణిమల రోజున సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలను నిర్వహించనున్నారు. నవంబరు రెండో తేదీన క్షీరాబ్ధి ద్వాదశిని పురస్కరించుకొని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి జగన్మోహిని అలంకారం, అమృత ప్రసాద నివేదన చేయనున్నారు. అలాగే 10న శ్రీరామపునర్వసు దీక్ష ప్రారంభం కానుండగా, డిసెంబరు 8 వరకు దీక్ష కొనసాగుంది. నవంబరు 16న గోదావరి నదీ హారతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ నెల 23 నుంచి 27 వరకు

మణవాళ మహామునుల తిరునక్షత్రోత్సవాన్ని పురస్కరించుకొని ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ సమయంలో ఐదు రోజులు విశేష బోగం, నివేదన ప్రత్యేక సేవా కాలం నిర్వహిస్తారు. 28న శ్రీ విశ్వక్సేనుల వారి తిరునక్షత్రాన్ని పురస్కరించుకొని స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు.

ఇంకెప్పుడు !?

- సీసీఐ కొనుగోళ్ల కేంద్రాల కోసం ఎదురుచూపులు
- పండగ తర్వాత కొనుగోళ్లకు కసరత్తు
- ఉమ్మడిజిల్లాలో 12 ప్రాంతాల్లో కేంద్రాలు



(ఫైల్)

ఖమ్మం, అక్టోబరు16 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : పత్తిసీజన్ ప్రారంభం కావడంతో.. సీసీఐ కొనుగోలు కేంద్రాల కోసం పత్తి రైతులు ఎదురుచూస్తున్నారు. ఖమ్మం వ్యవసాయమార్కెట్‌తో పాటు పలుచోట్ల ప్రైవేటు వ్యాపారులు ప్రస్తుతం పత్తి కొనుగోళ్ల సాగిస్తుండడంతో.. సీసీఐ వస్తే గిట్టుబాటు ధర వస్తుందని రైతులు ఆశిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో 12 ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు మార్కెటింగ్ శాఖ రంగం సిద్ధం చేసింది. అయితే కొనుగోలుకు ముహూర్తం ఇంకా నిర్ణయించలేదు. దీపావళి తర్వాత సీసీఐ కొనుగోలు కేంద్రాలు తెరుచుకోన్నాయి. సీసీఐకి, జిన్నింగ్‌మిల్లులకు మధ్య టెండర్ వివాదం నడవడంతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవ తీసుకుని వివాదం పరిష్కరించారు. దీంతో జిన్నింగ్ మిల్లులు టెండర్లు ఒకే చెప్పారు. అయితే జిన్నింగ్ మిలుల్ల వద్ద సౌకర్యాలు, కొనుగోళ్లకు ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు నోటీఫై చేయాలని సీసీఐ నుంచి ఆదేశాలు రావడంతో.. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల పరిధిలో సీసీఐ కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారు. ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి పత్తి కొనుగోలు కేంద్రం గుర్రాలపాడు జిన్నింగ్ మిల్లులో ప్రతిపాదించారు. పాలేరు నియోజకవర్గంలో ఖమ్మం రూరల్ మండలంలోని కొనుగోలు కేంద్రాలతో పాటు పాలేరు నియోజకవర్గంలో మూడు పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదించారు. అందులో జీళ్లచెరువు, పొన్నెకల్, తిరుమలాయపాలెంలో కొనుగోలు చేయనున్నారు. మధిర నియోజకవర్గంలో మూడు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా.. వైరా సెగ్మెంట్‌కు తల్లాడ జిన్నింగ్‌మిల్లువద్ద కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెంజిల్లాలో నాలుగు కొనుగోలు కేంద్రాలు, ఇల్లెందు వ్యవసాయమార్కెట్ పరిధిలో పత్తిని కారేపల్లి వద్ద జిన్నింగ్ మిల్లు ప్రతిపాదించారు. అలాగే సుజాతనగర్, బూర్గంపాడు మండలం లక్ష్మీపురం, అశ్వాపురం మండలంలో ప్రతిపాదించారు. బూర్గంపాడు మండలంలో మరో రెండు సీసీఐ కేంద్రాలను ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రైవేటు వ్యాపారులు క్వింటాకు రూ.6600 నుంచి 7వేలు, నాణ్యత లేకపోతే మరింత తక్కువగా కొనుగోలు చేస్తున్నారు. మొదటి విడత పత్తి కావడం, తేమశాతం అధికంగా ఉండడంతో వ్యాపారులు ఎక్కువ ధర పెట్టడంలేదు. దీంతో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేస్తే పత్తికి ధర పెరిగే అవకాశం ఉంది. సీసీఐ పత్తికి క్వింటాకు మద్దతు ధర రూ.8,110 ధర నిర్ణయించింది. ప్రస్తుతం సీసీఐ లేకపోవడంతో క్వింటాకు రూ.వెయ్యి ధర వ్యత్యాసం కనిపిస్తోంది. అయితే పత్తి కొనుగోళ్లలో సీసీఐ ఈసారి పలు మార్పులు చేపట్టింది. గతంలో లాగే నేరుగా సీసీఐ కేంద్రాలకు తీసుకెళ్లి పత్తిని అమ్మేపద్ధతి కాకుండా ముందుగా కపాస్ కిసాన్‌యాప్‌ను డౌన్‌లోడ్ చేసి స్లాట్ బుక్ చేయాల్సి ఉంటుంది. రైతులు ఈ యాప్ ద్వారా స్లాట్‌బుక్ చేసుకునే అవగాహన లేకపోతో రైతువేదికలు, వ్యవసాయమార్కెట్లలో కూడా అధికారులు ఈ యాప్‌లో స్లాట్‌బుకింగ్ సదుపాయాన్ని కలిపించారు. తద్వారా స్లాట్ బుకింగ్ చేసిన వారే సీసీఐ కు తీసుకెళ్లి పత్తి అమ్మే సదుపాయం కలుగుతుంది. ఈ నేపథ్యంలో పత్తి సీజన్ ప్రారంభం కావడంతో సీసీఐ కొనుగోలు ప్రారంభమైతే కొనుగోళ్లు ముమ్మరం కానున్నాయి.



మన్మోహన్ సింగ్ పేరుతో ఏర్పాటు చేసిన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ కళాశాల బోర్డు

ఎర్త్‌సైన్స్ యూనివర్సిటీకి

మన్మోహన్‌సింగ్ పేరు ఖరారు

- ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకున్న కేబినేట్
- సీఎం రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన మంత్రి తుమ్మల

కొత్తగూడెం, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి) : దేశంలోనే మొట్టమొదటి యూనివర్సిటీగా స్థాపించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఎర్త్‌సైన్స్ యూనివర్సిటీకి భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ పేరును ఖరారు చేస్తూ రాష్ట్ర కేబినేట్ నిర్ణయం తీసుకుంది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గురువారం జరిగిన కేబినేట్ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. కాగా.. గతంలోనే కొత్తగూడెంలోని కాకతీయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలో సుమారు 300 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా పేరును నిర్ణయిస్తూ ఈ ఏడాది జూలై 9న తెలంగాణ ఉన్నత విద్యాశాఖ నిర్ణయం తీసుకుంటూ జీవో విడుదల చేసింది. ఇప్పటికే రూ. వెయ్యి కోట్లతో అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయగా.. తాజాగా ఎర్త్ సైన్స్ యూనివర్సిటీకి మన్మోహన్ సింగ్ పేరును ఖరారు చేస్తూ క్యాబినేట్ నిర్ణయం తీసుకోవడం పట్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఏర్పాటు మొదలు నుంచి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న ఉమ్మడి జిల్లాకు విశ్వవిద్యాలయం దక్కడం ద్వారా తాను కలగన్న స్వప్నం సాకారమైందన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం తెలంగాణ విద్యా రంగానికి కొత్త దిశను చూపుతుందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా విద్యార్థులకు మంచి విద్యావకాశాలు లభించే అవకాశాలు ఏర్పాడుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల.. సీఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ మంత్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ విశ్వవిద్యాలయంలో జియోకెమిస్ట్రీ, జియోఫిజిక్స్, ప్లానెటరీ జియాలజీ, స్ట్రక్చరల్ జియాలజీ, పర్యావరణ భూగర్భశాస్త్రం వంటి కోర్సులు అందుబాటులోకి రానున్నాయి. భూగర్భ వనరుల పరిశోధనకు, దేశ సుస్థిర అభివృద్ధికి ఇది ప్రధాన కేంద్రమవుతుందని నిపుణులు భావిస్తున్నారు.

మలేషియా తరహాలో..

పామాయిల్ నర్సరీ ఏర్పాటు

- ఆధునిక పద్ధతిలో నిర్వహణ
- నేడు నారంవారిగూడెంలో నర్సరీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టనున్న మంత్రి తుమ్మల
- వివరాలు తెలిపిన పామాయిల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రాంచంద్రప్రసాద్

4



శర వేగంగా..

- టీటీడీ వేంకటేశ్వరస్వామి ఆలయ స్థల కేటాయింపు పనులు
- పరిశీలించిన దేవాదాయ శాఖ స్థపతి వాళీనాయగం
- స్థలాన్ని అప్పగించాలని ఆదేశించిన ఖమ్మం కలెక్టర్
- కలెక్టరేట్‌లో సమీక్ష



స్థలం పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి తదితరులు

ఖమ్మం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి) : రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషితో ఖమ్మంలో వెలియనున్న కలియుగదైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణానికి అవసరమైన స్థల కేటాయింపు పనులు శర వేగంగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర దేవాదాయశాఖ స్థపతి వాళీనాయగం గురువారం ఖమ్మం అర్బన్ మండలంలోని అల్లీపురం వద్ద కేటాయించిన 20 ఎకరాల స్థలాన్ని అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, ఆర్డీవో నరసింహారావు, తహసీల్దార్ సైదులు, వీవీపాలెం సొసైటీ అధ్యక్షుడు సైదుబాబు తదితరులతో కలిసి పరిశీలించారు. ఆలయ నిర్మాణానికి అవసరమైన స్థలంతో పాటు సమీపంలో మరికొంత స్థలం కూడా ఉండడంతో ఇది అనువైన ప్రాంతంగా స్థపతి నిర్ణయించారు. అనంతరం కలెక్టరేట్‌లో ఆలయ (మిగతా 4వ పేజీలో)

వీకే కోల్‌మైన్ ఏర్పాటుతో

కొత్తగూడెం ఏరియాకు మహర్దశ

- పనుల ప్రారంభంతో కార్మిక ప్రాంతాల్లో సందడి
- నిరుద్యోగులకు అందనున్న ఉపాధి అవకాశాలు

కొత్తగూడెం టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): సింగరేణి కొత్తగూడెం ఏరియాలో వెంకటేష్‌ఖని కోల్‌మైన్ పనులు ప్రారంభమయ్యాయి. వీకే కోల్ మైన్ పనులు ప్రారంభంతో కొత్తగూడెం ఏరియాకు మహర్దశ పట్టనుంది. పనులు ప్రారంభం కావడంతో కార్మిక ప్రాంతంలో సందడి మొదలైంది. సింగరేణి యాజమాన్యం చేసిన భగీరథ ప్రయత్నం కారణంగా ఎట్టకేలకు వీకే కోల్‌మైన్ పనులకు అనుమతులు లభించాయి. వీకే కోల్‌మైన్ టెండర్లను దక్కించుకున్న సంబంధిత కాంట్రాక్టర్ పనులను ప్రారంభించారు. ఓవర్‌బర్డెన్ పనులు ఈ ఏడాదిలోపు పూర్తి అయితే బొగ్గు వెలికితీసే పనులను ప్రారంభిస్తామని సంబంధిత సింగరేణి అధికారులు తెలిపారు. వీకే 7 కోల్ మైన్ సుమారు 40 సంవత్సరాల భవిష్యత్ ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఓపెన్ కాస్ట్ పనులు వేగవంతం అవుతున్న నేపథ్యంలో ఇప్పటికే సింగరేణి అధికారులు జీఎం కార్యాలయాన్ని దూర ప్రాంతంలో నిర్మించారు. నిర్మాణ పనులకు అంతరాయం ఏర్పడకుండా ముందస్తుగా వర్క్‌షాప్‌ను సైతం ఇతర ప్రాంతానికి తరలించారు. కొత్తగూడెం నుంచి భద్రాచలం వెళ్లే జాతీయ రహదారి సైతం మార్పులు చేసి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. వికే 7 కోల్ మైన్ నిర్మాణం వల్ల సింగరేణి కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికులు, లోడింగ్, అన్‌లోడింగ్ పారిశుధ్య కార్మికులతో పాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 5 వేల మందికి ఉపాధి అవకాశాలు దొరికే పరిస్థితులు ఉన్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఓబీ పనులను శరవేగంగా కొనసాగిస్తున్నారు. కొత్తగూడెం ఏరియాలోని పలు భూగర్భ బావులు, గౌతంఖని ఓపెన్‌కాస్ట్ మూత పడడంతో ఆ ప్రాంతంలో జీవకళ కోల్పోయి నిర్మానుష్యంగా మారింది. కొత్తగూడెం ఏరియాలో పనిచేసిన వందలాది మంది కార్మికులను సత్తుపల్లి లోని జేవిఆర్ ఓపెన్‌కాస్ట్, కిష్టారం ఓపెన్‌కాస్ట్‌లకు బదిలీలు చేశారు. గత 2 నెలల క్రితం వికె 7 కోల్ మైన్‌కు అన్ని రకాల అనుమతులు రావడంతో పనులను ప్రారంభించడం వల్ల ఆ ప్రాంతంలో సందడి మొదలైంది. రుద్రంపూర్, గౌతంపూర్ ఏరియాలకు మళ్లీ జీవకళ వచ్చినట్లైంది. ఓబి పనులు ఈ ఏడాదిలో పూర్తి అయితే ఈ ఏడాది నుంచే బొగ్గు ఉత్పత్తి చేసే ప్రక్రియను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఏడాది పది లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని వచ్చే ఏడాది 18 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 2027-2028 సంవత్సరానికి 40 లక్షల టన్నులు 2028-2029 సంవత్సరానికి 53 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేయాలనే లక్ష్యంతో అధికారులు ముందుకు సాగుతున్నారు. బొగ్గు ఉత్పత్తి ప్రారంభమైతే కార్మికుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి. సింగరేణి యాజమాన్యం కొత్తగూడెం ఏరియాలో బొగ్గు ఉత్పత్తిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుంది. 267 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా సీఎస్‌పీని నిర్మించేందుకు అవసరమైన టెండర్ ప్రక్రియను పూర్తి చేశారు. వికె కోల్‌మైన్, పద్మావతిఖని 5 ఇంక్లైన్ భూగర్భ బావులను సైతం బొగ్గు ఉత్పత్తికి అంతరాయం జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నారు. వచ్చే ఏడాది నాటికి బొగ్గును వెలికితీసే పనులలో అధికార యంత్రాంగం నిమగ్నమైంది.

నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్నాం
శ్రీ రమేష్, వీకే కోల్‌మైన్ ప్రాజెక్టు అధికారి

కొత్తగూడెం ఏరియాలోని వికె కోల్‌మైన్‌లో బొగ్గు ఉత్పత్తి పనులను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఓబీ పనులను పూర్తి చేయడం ద్వారా బొగ్గు ఉత్పత్తిని ఈ ఏడాది చివరినాటికి చేయాలని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నాం. కోల్‌మైన్ సమీప ప్రాంతాల నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రాధాన్యత ఇస్తున్నాం. సింగరేణి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్మాణపు పనులను వేగవంతం చేస్తున్నాం.

మద్యం టెండర్లకు కిక్

- గురువారం పెరిగిన దరఖాస్తులు
- ఖమ్మం జిల్లాలో అందిన దరఖాస్తులు 1,164


దరఖాస్తులను పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్ జనార్థన్‌రెడ్డి

ఖమ్మం సంక్షేమ విభాగం, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): రెండేళ్ల కాలపరిమితికి రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణాలకు టెండర్ ప్రక్రియను ప్రకటించింది. అయితే గత వారం రోజులుగా అరకొరగా ఉండి కొన్ని మద్యం దుకాణాలకు ఒక్క దరఖాస్తులు కూడా అందలేదు. అయితే గురువారం సాయంత్రం నుంచి మాత్రం మద్యం టెండర్లుకు కిక్ కనిపిస్తొంది. తెలంగాణ రాష్ట్రంలోనే ఉమ్మడి ఖమ్మం జిల్లా ముందు వరసలో ఉంది. ఖమ్మం జిల్లాలో బుధవారం వరకు కేవలం 672 దరఖాస్తులు రాగా గురువారం ఒక్క రోజే 492 దరఖాస్తులు అందాయి. దీంతో ఖమ్మం జిల్లాలో దరఖాస్తుల సంఖ్య అనూహ్యంగా 1,164కు చేరింది. ఖమ్మం ఎక్సైజ్ 1 స్టేషన్ పరిధిలోని మద్యం దుకాణాలకు 395లకు పైగా దరఖాస్తులు రావడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రథమ స్థానంలో దూసుకుపోతుంది. ఖమ్మం-2 ఎక్సైజ్ స్టేషన్‌కు 215 దరఖాస్తులు చేరాయి. నేలకొండపల్లి-90, వైరా-81, మధిర-98, సత్తుపల్లి-247, సింగరేణి-40 దరఖాస్తులు అందాయి.

ఖమ్మంలో టెండర్ల ప్రక్రియను పరిశీలించిన డిప్యూటీ కమిషనర్

మద్యం టెండర్లు తీరును ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి పరిశీలించారు. గురువారం ఖమ్మం నగరంలోని ఎక్సైజ్ 1 స్టేషన్‌లో ఏర్పాటు చేసిన ఏడు ఎక్సైజ్ స్టేషన్ల టెండర్లు కౌంటర్‌ల ప్రక్రియను స్టేషన్‌ల వారీగా రికార్డులను పరిశీలించారు.

ఏపీ నుంచి మద్యం వ్యాపారులు దరఖాస్తుల తాకిడి అంచనాలు వేశారు. గతేడాదికి ఇప్పుడు చోటు చేసుకుంటున్న మార్పులను తెలుసుకున్నారు. మద్యం దరఖాస్తులు అందించే వారికి ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేంద్రరెడ్డిని, ఏఈఎస్‌కు సూచించారు.

మళ్లీ ఆ నలుగురే

కథనంపై విచారణ

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఖమ్మంక్రైం, అక్టోబరు16(ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగకు ఏర్పాటు చేయనున్న టపాసుల షాపుల ఏర్పాటులో సిండికేట్‌గా ఏర్పడి నలుగురు చేస్తున్న దందాపై ఆంధ్రజ్యోతి పత్రికలో గురువారం 'మళ్లీ ఆ నలుగురే అంటూ కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన పోలీసుశాఖ నిఘావర్గాలు గురువారం విచారణ చేశారు. పోలీసుకమిషనర్ సునీల్‌దత్ ప్రత్యేకంగా ఈకథనంపై పూర్తి వివరాలు సేకరించి దందాకు పాల్పడుతున్న ఆనలుగురు ఎవరో విచారణ చేయాలంటూ సంబంధిత నిఘావర్గాలకు ఆదేశించినట్టు తెలిసింది. కాగా దందా చేస్తున్న ఆ నలుగురు సిండికేట్‌లో మిగతా సభ్యులతో మేం కాదని ఎవరో మాకు తెలియదు అంటూ ప్రచారం చేసినట్టు తెలిసింది. అదేవిధంగా అక్రమ సిండికేట్ సభ్యులు కూడా ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనాన్ని వాట్సాప్ ద్వారా పలువురు అధికారులకు కూడా పంపి చర్చించినట్టు సమాచారం. కాగా టపాసుల షాపుల ఏర్పాటుకు సంబంధించిన మిగతాశాఖలలోని అధికారులతో మామూళ్ల విషయంపై గురువారం చర్చించారని సమాచారం. ఆంధ్రజ్యోతి పత్రికలో కథనం రావడంతో పలువురు అధికారులు ఇప్పుడే డబ్బులు వద్దని తర్వాత చేసుకుంటామంటూ నిరాకరించినట్టు తెలిసింది. ఇప్పటికే రెండుశాఖలకు మామూళ్లు ముట్టిన విషయంపై సంబంధిత అధికారులకు సైతం దీనిపై చర్చించి మేం కేవలం ఆన్‌లైన్ ద్వారానే అనుమతి ఇచ్చాం. మాకు సంబంధం లేదని సమాధానం చెప్పడం విశేషం. దీనిపై పోలీసులు విచారణ పూర్తిచేసిన తర్వాత నిజానిజాలు తేలే అవకాశం ఉంది.

ఆరోగ్యమహిళా కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర అదనపు డైరెక్టర్ డాక్టర్ శశిశ్రీ


ఆస్పత్రిలో వంటషెడ్డును పరిశీలిస్తున్న దృశ్యం

ఖమ్మం కలెక్టరేట్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఆరోగ్య మహిళా కార్యక్రమం అమలు, మహిళలకు అందజేస్తున్న స్క్రీనింగ్, నిర్ధారణ సేవల విధానాన్ని సమగ్రంగా అమలుచేయాలని రాష్ట్ర అదనపు డైరెక్టర్ శశిశ్రీ, అదనపు కలెక్టర్ శ్రీజ అన్నారు. గురువారం ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్) ను వారు సందర్శించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య మహిళా కార్యక్రమంలో మహిళలకు అందుతున్న వైద్య సేవలు, వైద్య పరీక్షలు, వైద్య చికిత్సలను పర్యవేక్షించారు. వైద్య సిబ్బంది సేవల వివరాలు, సిబ్బంది నైపుణ్యాలు, సేవల నాణ్యత, కార్యక్రమం అమలులో పాటించాల్సిన మార్గదర్శకాలపై పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్య రక్షణతో పాటు వ్యాధుల ప్రాథమిక నిర్ధారణలో మరింత సమర్థతతో ముందుకు సాగాలని తెలిపారు. ప్రతి మంగళవారం, గురువారం రోజుల్లో రేడియాలజిస్ట్ సేవలను ఏర్పాటు చేయాలన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో స్త్రీలకు వ్యాధులకు పరీక్షలు, చికిత్సలతో పాటు వ్యాధులపట్ల అవగాహనా కల్పించి మహిళల ఆరోగ్యం పట్ల ఉన్న అపోహలను, అనుమానాలను నివృత్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ బి. కళావతి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్. రామారావు తదితరులు పాల్గొన్నారు.

హరినాథబాబా ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయండి


ఈవోను సన్మానిస్తున్న దృశ్యం

భద్రాచలం, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): భద్రాచలంలోని రంగనాయకుల గుట్టపై వెలసిన శ్రీ కుసుమహరినాథబాబా నూతన ఆలయ నిర్మాణానికి గోదావరి పుష్కర నిధులు మంజూరు చేయించాలని భద్రాద్రి దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావును హరినాథబాబా దేవస్థానం ధర్మకర్తల మండలి కోరింది. గురువారం భద్రాద్రి దేవస్థానం ఈవోను వారు కలిసి గతంలో బహుళ అంతస్తు భవనాలు ఉండటంతో కుసుమహరినాథబాబా ఆలయం భక్తులకు కనపడక, అలాగే ఎత్తయిన ప్రదేశంలో ఉండటంతో రాలేకపోయారని తెలిపారు. ఈ క్రమంలో ఇటీవల రామాలయ అభివృద్ధి పనుల కోసం ఇళ్లను తొలగించడంతో పనులు చేపట్టనున్నారని ఇదే సమయంలో శిథిలావస్థకు చేరిన హరినాథబాబా ఆలయాన్ని పునర్నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.. 2027లో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తున్న క్రమంలో నూతన ఆలయ నిర్మాణానికి ప్రణాళిక అంచనాలు రూపొందించి నిధులు మంజూరు చేయించి ఆలయ నిర్మాణానికి సహకరించాలన్నారు.

ఆర్టీసీ అభివృద్ధిలో కీలకపాత్ర సిబ్బందిదే

- కరీంనగర్ జోన్, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సోలమన్



ఉద్యోగులను సన్మానిస్తున్న ఆర్టీసీ అధికారులు

ఖమ్మంఖానాపురంహవేలి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) అభివృద్ధిలో డ్రైవర్లు, కండక్టర్లు, మెకానిక్‌లు కీలకపాత్ర పోషిస్తున్నారని ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్, కరీంనగర్ జోన్ సోలమన్ అన్నారు. గురువారం నగరంలోని ఖమ్మం నూతన బస్టాండ్‌లోని కాన్ఫరెన్స్ హాల్ లో రీజినల్ స్థాయి ప్రగతి చక్ర అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా రీజనల్ మేనేజర్, సరిరాం మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేయడం ద్వారా విధి నిర్వహణలో ఉన్నత ప్రమాణాలను పాటించడం ద్వారా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక కాబడిన ఉద్యోగులకు అభినందనలు తెలియజేసి, మిగిలిన సిబ్బంది అంతా వీరిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. డ్రైవర్ కేటగిరి నుంచి 10 మంది, కండక్టర్ కేటగిరి నుంచి 7, టిమ్ డ్రైవర్ కేటగిరి నుంచి 3, మెకానికల్ కేటగిరి నుంచి 3, పీహెచ్‌బీ డ్రైవర్ కేటగిరి నుంచి 5, ఉత్తమ బస్ స్టేషన్‌గా మధిర డిపో పరిధిలోని వైరా బస్టాండ్‌కు ప్రగతి చక్ర అవార్డు తోపాటు. మొత్తం 29 మందికి ప్రగతి చక్ర అవార్డులను అందించారు. ఈ సందర్భంగా సోలమన్ మాట్లాడుతూ ఉద్యోగులు తమ పనిపై నిబద్ధతతో పనిచేస్తే ప్రయాణీకుల మన్ననలు పొందడంతో బాటు, సంస్థ కూడా ఆర్థికంగా బలపడుతుందని అన్నారు. ఆర్టీసీ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు తమ వంతు పాత్రను నిజాయితీగా పోషించాలి అని అన్నారు. ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రగతి చక్ర అవార్డులు అందించి అభినందించారు. దసరా ఆపరేషన్‌లో భాగంగా సెప్టెంబరు 27 నుంచి అక్టోబరు 6 వరకు ఆర్టీసీ ప్రయాణం చేసిన ప్రయాణికులకు లక్కీడీప్ ద్వారా విజేతలను ప్రకటించి విజేతలకు ఈడి చేతుల మీదుగా బహుమతులు అందించారు.మొదటటి బహుమతివిజేత కేఎల్ కాంతారావుకు రూ. 25 వేలు, ద్వితీయ బహుమతి విజేత డి. సాయిబాబా రూ.15 వేలు, తృతీయ బహుమతి సునీల్‌కుమార్ రూ. 10 వేల బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య, పర్సనల్ ఆఫీసర్ శ్రీ.సంపత్, రీజియన్ డిపోల డిపో మేనేజర్లు, పాల్గొన్నారు.

ఆర్టీఏ శాఖ నిర్లక్ష్యం

- బస్సు నెంబరుతో తిరుగుతున్న లారీ
- కూసుమంచి స్కూల్ బస్సు నెంబర్, మెదక్‌లో లారీకి కేటాయింపు
- ఓవర్ లోడ్‌తో వెళుతూ ట్రాఫిక్ ఉల్లంఘనతో వెలుగులోకి


మెదక్ పోలీసులు పంపిన నోటీసులో కనిపిస్తున్న నకిలీ లారీ


స్కూల్ యాజమాన్యానికి అందిన నోటీసులు

కూసుమంచి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ఆర్టీఏ అధికారుల నిర్లక్ష్యం, అవినీతి బయటపడింది. మెదక్ జిల్లాలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించారంటూ ఖమ్మం జిల్లా కూసుమంచిలోని గ్లోబల్ స్కూల్ యాజమాన్యానికి జరిమానా విధిస్తూ మెదక్ జిల్లా పోలీసు అధికారులు పంపించిన నోటీసులు కలకలం సృష్టించాయి. స్కూల్ యాజమాన్యానికి పంపించిన నోటీసులో లారీ కనిపించడంతో స్కూల్ యాజమాన్యం నిర్ఘాంతపోయింది. బస్సు నెంబరుతో లారీ తిరుగుతోందని గుర్తించారు... కూసుమంచిలోని గ్లోబల్‌స్కూల్ యాజమాన్యానికి మెదక్ పోలీసు అధికారులనుంచి గురువారం నోటీసులు అందాయి. టీఎస్08యూబీ3469 నెంబరుగల లారీ ఓవర్‌లోడుతో వెళుతుండగా ఫోటోతో సహా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించారంటూ రూ.235 జరిమానా విధిస్తూ నోటీసులు పంపించారు. వాస్తవానికి ఆ నెంబరుతో కూసుమంచిలో స్కూల్ బస్సునెంబరు రిజిస్ట్రేషన్ అయి ఉంది. ఇదేనెంబరుతో మెదక్‌లో ఒక లారీ తిరుగుతున్నట్లుగా గుర్తించారు. ఓవర్‌లోడుతో వెళుతుండగా ఫోటో తీసిన అధికారులు జరిమానా విధించడంతో నకిలీనెంబరుతో తిరుగుతున్నట్లుగా వెలుగుచూసింది. దీంతో స్కూల్ యాజమాన్యం నిర్ఘాంతపోయారు. ఆర్టీఏ అధికారుల నిర్లక్ష్యం బయటపడినట్లయింది. అయితే ఏదైన ప్రమాదం జరిగి ఎవరి ప్రాణాలైనా కోల్పోతే బస్సు యాజమాన్యానికి శిక్ష విధిస్తారా అంటూ స్కూల్ చైర్మన్ మహ్మద్ ఎర్షాద్ ప్రశ్నించారు. దీనిపై ఖమ్మం ఆర్టీఏ అధికారులకు పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఇలా నకిలీ నెంబర్లు పెట్టుకుని తిరిగే వాహనాలను ఆర్టీఏ అధికారులు గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మలేషియా తరహాలో.. పామాయిల్ నర్సరీ

- ఆధునిక పద్ధతిలో నిర్వహణ
- నేడు నారంవారిగూడెంలో నర్సరీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టనున్న మంత్రి తుమ్మల
- పామాయిల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి


మలేషియాలో ఫామాయిల్‌లో తెగుళ్లు రాకుండా నర్సరీలో మొక్కలకు ట్రైకోదర్మా మందు వేస్తున్న మంత్రి తుమ్మల (ఫైల్)

దమ్మపేట, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : అశ్వారావుపేట మండలం నారంవారిగూడెంలో మలేషియా తరహాలో ఆధునిక పద్ధతిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ఆయిల్‌పాం నర్సరీలో వ్యవసాయశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆయిల్‌పాం మొలకలు నాటనున్నట్లు పామాయిల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రాంజేంద్రప్రసాద్ తెలిపారు. గురువారం తన నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇటీవల మలేషియాలో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల ఆధ్వర్యంలో ఉన్నతాధికారులతో కలిసి ఆయిల్‌పాం సాగుపై అధ్యయనం చేయడం జరిగిందన్నారు. ఆ తరహాలో పామాయిల్ నర్సరీలను నిర్వహించాలని తుమ్మల యోచించినట్లు చెప్పారు. ఇందులో భాగంగానే మంత్రి తుమ్మల సూచనల మేరకు నారంవారిగూడెంలో ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయ శాస్త్రవేత్తల పర్యవేక్షణలో ఏర్పాటు చేయనున్న పామాయిల్ నర్సరీలో మంత్రి తుమ్మల మొలకలు పెట్టి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. ఈ పద్ధతిలో ఎలాంటి తెగుళ్లు ఆశించకుండా మొలకలు నాటేటప్పుడే బ్యాగుల్లో జ్ఞానోదర్మాలాంటి తెగుళ్ల సోకకుండా ట్రైకోదర్మా విరిడి మందు కలపడంతో పాటు మొక్క పెరుగుదలకు వ్యామ్ వంటి వాటిని వాడనున్నట్లు తెలిపారు. రైతులు ఎక్కువగా పామాయిల్ సాగులో పొట్టి రకాన్ని సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. అన్ని వెరైటీలు పరిశీలించి సిరాడ్ రకంతో పాటు మరికొన్ని రకాలను ఎంపిక చేసి నర్సరీలలో పామాయిల్ మొక్కలను పెంచనున్నట్లు ఆలపాటి రాంచంద్రప్రసాద్ తెలిపారు. అక్రమాలకు తావు లేకుండా నాణ్యమైన మొక్కలను అందించేందుకు మొక్క కవర్లపై ఆయిల్‌ఫెడ్ గుర్తును ప్రచురించడం జరుగుతుందన్నారు. అప్పారావుపేట, అశ్వారావుపేట పామాయిల్ కర్మాగారాల పరిధిలోని నర్సరీలలో ఈఏడాది 5లక్షల పామాయిల్ మొక్కలను శాస్త్రవేత్తల పర్యవేక్షణలో పెంచేందుకు ఆయిల్‌ఫెడ్ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పామాయిల్ రైతుల సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి తుమ్మల చర్యలు చేపట్టారని, పామాయిల్ నూతన కర్మాగారాల ఏర్పాటు, నర్సరీల నిర్వహణలో శాస్త్రవేత్తల పర్యవేక్షణ, అధిక ఆయిల్ రికవరీ సాధించేందుకు చర్యలు చేపట్టటంతో ఆయిల్‌ఫెడ్‌లో సత్ఫలితాలు వస్తున్నాయని ఆలపాటి అన్నారు. ఇప్పటికే ఆయిల్‌ఫెడ్ అధికారులు, రైతుల కృషి సహకారంతో 3లక్షల టన్నుల పామాయిల్ గెలలను గానగ ఆడగా.. ఎప్పుడూ లేని విధంగా అత్యధిక రికవరీ శాతం సాధించినట్లు తెలిపారు. మలేషియాలో వచ్చే ఆయిల్ రికవరీ శాతం కంటే తెలంగాణలో ఆయిల్ రికవరీశాతం ఎక్కువగా ఉండనున్నట్లు తెలిపారు. నారంవారిగూడెం నర్సరీలో మొలకలు నాటే కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో పాటు అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఆయిల్‌ఫెడ్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొంటారని ఆలపాటి వివరించారు. ఈ కార్యక్రమంలో పామాయిల్ రైతులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో దొడ్డా ప్రసాదు, కేవి సత్యనారాయణ, మన్నెం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

శర వేగంగా..

(3వ పేజీ తరువాయి)

స్థల కేటాయింపు, ఆలయం నిర్మాణ స్థలంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆలయ నిర్మాణ స్థలం టీటీడీకి అప్పగించాలని సూచించారు. ఆలయ నిర్మాణంతో పాటు విడిది, వసతి గృహాలకు, వేద పాఠశాల, కళ్యాణ మండపం, కళాక్షేత్రం, భజన మండపం తదితర సౌకర్యాల కల్పనకు స్థలం అనువుగా ఉందని, రాష్ట్రపతి, ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి తదితర ప్రముఖులు ఆలయ సందర్శనకు, విడిదికి అవసరమైన హెలీ ప్యాడ్ సౌకర్యాల కల్పనకు ప్రణాళిక చేపట్టాలని కలెక్టర్ అనుదీప్ సూచించారు. ఆగమశాస్త్ర ప్రకారం స్థలంలో నిర్మాణాలకు అనువుగా కార్యాచరణ ఉంటుందన్నారు ఆలయ నిర్మాణంతో ఆధ్యాత్మిక శోభతో పాటు పర్యాటక శోభ సంతరించుకుంటుందని కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్షలో జిల్లా అధికారులు పాల్గొన్నారు. కాగా.. నగరంలోని కాలువ ఒడ్డు శ్రీ సత్యనారాయణ సహిత వీరాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించి స్వపతి వాళీనాయగం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక మాస పూజోత్సవ కార్యక్రమాల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా దేవాదాయ ధర్మదాయ సహాయ కమిషనర్ వీర స్వామి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

మతోన్మాదాన్ని అడ్డుకోవటంలో

యువత కీలక పాత్ర వహించాలి

- టీపీటీఎఫ్ మాజీ రాష్ట్ర కార్యదర్శి మనోహర్ రాజు
- పీడీఎస్‌యూ 23వ రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘం ఎన్నిక

ఖమ్మంఅర్బన్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మతోన్మాదాన్ని అడ్డుకోవటంలో విద్యార్థులు యువత కీలక పాత్ర వహించాలని టీపీటీఎఫ్ మాజీ రాష్ట్రకార్యదర్శి మనోహర్‌రాజు అన్నారు. డిసెంబర్ మొదటి వారంలో ఖమ్మంలో జరుగనున్న పీడీఎస్‌యూ రాష్ట్ర 23వ మహాసభల కోసం ఆహ్వాన సంఘం ఎన్నిక సమావేశం గురువారం నిర్వహించారు. పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ అధ్యక్షతన పార్టీ జిల్లా కార్యాలయం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈసందర్భంగా మనోహర్ రాజు మాట్లాడుతూ మోదీ ప్రభుత్వం విద్యను సంక్షోభంలోకి నెడుతోందన్నారు. నూతన జాతీయ విద్యావిధానంపేరుతో మతరాజకీయాలను జొప్పిస్తోందన్నారు. విద్యార్థుల ఫెలోషిప్‌లను నిలిపివేయటం జరుగుతోందన్నారు. ప్రజాపాలన పేరుతో అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గత ప్రభుత్వాల మాదిరిగానే వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ సమావేశంలో పీడీఎస్‌యూ రాష్ట్రప్రధాన కార్యదర్శి ఎస్.అనిల్, పూర్వనాయకులు పోటు రంగారావు,ఆవుల అశోక్,ప్రముఖ విద్యాసంస్థల అధినేతలు రామచంద్రరావు,మతీన్,రవి మారుత్, శశిధర్ రెడ్డి, బ్రహ్మం, సూరిబాబు, విద్యాసంస్థల,పెన్షనర్ల,లెక్చరర్ల, తదితర సంఘాల నాయకులు పీడీఎస్‌యూ పూర్వ విద్యార్థులు వడ్డెల్లి కృష్ణమూర్తి, ఐవీ రమణ పాల్గొన్నారు.

ఆహ్వాన సంఘం ఎన్నిక

పీడీఎస్‌యూ రాష్ట్రమహాసభల విజయవంతం కోసం ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు గౌరవ అధ్యక్షుడిగా ప్రముఖ విద్యావేత్త ఐవీ రమణారావు, అధ్యక్షుడిగా వి.మనోహర్‌రాజు, ప్రధాన కార్యదర్శిగా కాంపాటి పృథ్వీ, కోశాధికారిగా ఆవుల అశోక్‌లను ఎన్నుకున్నారు.


పీడీఎస్‌యూ రాష్ట్ర మహాసభల లోగో విడుదల చేస్తున్న నాయకులు

రైతులు, బీసీల సమస్యల సాధనకు సీపీఎం పోరాటాలు

- నేటినుంచి పార్టీ నేతల పొలం బాట
- కేంద్రం మెడలు వంచి బీసీ రిజర్వేషన్ సాధించాలి
- బీసీ రిజర్వేషన్ల సాధనకు నేడు చలో రాజ్‌భవన్
- సీపీఎం జిల్లా కమిటీ ప్రకటన


మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం అర్బన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : రైతులు, బీసీల సమస్యల సాధనకు సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి పలు పోరాటాలు నిర్వహించనున్నట్లు సీపీఎం జిల్లా కమిటీ ప్రకటించింది. గురువారం సీపీఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి నున్నానాగేశ్వరరావు విలేకరులతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల సాధన డిమాండ్ చేస్తూ శుక్రవారం చలో రాజ్‌భవన్ కార్యక్రమంతో పాటు పంటలు దెబ్బతిన్న అన్నదాతలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ.. సీపీఎం జిల్లాకమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి 21వ తేదీ వరకు గ్రామాల్లో రైతుల పంట పొలాలను సందర్శిస్తామన్నారు. ఈ సందర్భంగా పంట నష్టాన్ని పరిశీలించడంతో పాటు రైతులతో చర్చించి పంట నష్ట పరిహారాన్ని డిమాండ్ చేస్తామన్నారు. అనంతరం 23, 24, 25 తేదీల్లో జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో రైతులను సమీకరించి ధర్నాలు నిర్వహిస్తామన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే 30వ తేదీన జిల్లా కేంద్రంలో భారీ ధర్నా చేపట్టి దిగ్బంధిస్తామని తెలిపారు. అతివృష్టితో పాటు సకాలంలో యూరియా అందుబాటులో లేక పత్తి, వరి, పెసర, మొక్కజొన్న, మిర్చి తదితర పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. పత్తికి కేంద్రం మద్దతు ధర క్వింటాకు రూ. 7711 నిర్ణయించటం హర్షనీయమే అయినా.. పత్తి కొనుగోలుకు సీసీఐ ఇంకా ముందుకు రాకపోవడం వల్ల రైతులు దళారులబారిన పడుతున్నారని చెప్పారు. ఖమ్మంమార్కెట్‌లో క్వింటా పత్తిని రూ. 4600కే కొనుగోలు చేస్తుండడం వల్ల రైతులు విపరీత దోపిడీకి గురవుతున్నారని ఆరోపించారు. అధిక వర్షాలు సంభవించినప్పుడు పంట నష్టం అంచనాకు మంత్రి తుమ్మల ఆదేశించినప్పటికీ.. ఎంత నష్టం వాటిల్లింది, ఎంత పరిహారం ఇస్తారో, ఎప్పుడు ఇస్తారో లెక్క చెప్పలేదన్నారు. బీసీ రిజర్వేషన్లను సాధించేందుకు కలిసి వచ్చే అన్ని రాజకీయ పార్టీలను ఢిల్లీకి తీసుకుపోయి పోరాటం ఉధృతం చేయాలన్నారు. బీసీ బిల్లుకు సహకరించని బీజేపీ బీసీ బంద్‌కు పిలుపునివ్వడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. బీసీలకు జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లతో పాటు సబ్‌ప్లాన్ నిధులను సక్రమంగా వినియోగించాలని సీపీఎం ఆధ్వర్యంలో గతంలో అనేక పోరాటాలు నిర్వహించామన్నారు. రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో శుక్రవారం చలో రాజ్‌భవన్ కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు చెప్పారు.ఈసమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, వై.విక్రమ్ పాల్గొన్నారు.


యూరియా కోసం బారులు తీరిన రైతులు


యూరియా కోసం క్యూలైన్లో ఉన్న రైతులు

కరకగూడెం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం సబ్ సెంటర్ వద్ద గురువారం యూరియా కోసం మండలంలోని రైతులు ఉదయం నుంచి పెద్దఎత్తున బారులు తీరారు. కొన్ని రోజులుగా సొసైటీలో యూరియా కొరత ఉండటంతో రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులు పడల్సి దుస్థితి నెలకొంది. దీంతో సొసైటీలో యూరియా కొరత అనే కథనం ఆంధ్రజ్యోతిలో బుధవారం రావడంతో స్పందించిన అధికారులు బుధవారం యూరియాను సబ్ సెంటర్‌లో అందుబాటులో యూరియాను దిగుమతి చేశారు. బుధవారం డీడీలు కావడంతో గురువారం యూరియా కోసం మండలంలోని మహిళ రైతులతో సహా బారులు తీరారు. ఆధార్ కార్డుపై ఒకటి రెండు కట్టలు మాత్రమే ఇస్తుండటంతో సబ్ సెంటర్ వద్ద రైతులు పెద్దఎత్తున బారులు తీరుతున్నారు. రైతులు తమ ద్విచక్ర వాహనాలు, ఆటోలు నిలపడంతో సబ్ సెంటర్ వాహనాల రద్దీ ఎక్కువ కావడంతో వాహన దారులు అనేక ఇబ్బందులు పడ్డారు. అధికారులు టెంట్, తాగునీరు అందుబాటులో ఉంచాలని రైతులు కోరుతున్నారు.

చెరకు రైతులకు తీపి కబురు..

- చెరకు రైతులకు పలు ప్రోత్సాహకాలను ప్రకటించిన మధుకాన్ పంచదార కర్మాగారం
- అధిక దిగుబడి సాధించిన రైతుకు రూ.లక్ష బహుమతి
- ఫ్యాక్టరీకి ఎక్కువ చెరకు సరఫరా చేసిన రైతుకు రూ.లక్ష బహుమతి
- మధుకాన్ ఎండీ నామా కృష్ణయ్య వెల్లడి



నేలకొండపల్లి, అక్టోబరు16(ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం రాజేశ్వరపురం వద్ద ఉన్న మధుకాన్ పంచదార కర్మాగారం తన రైతులకు తీపి కబురు అందించింది. దాదాపు 45 రోజులు ముందుగా చెరకు ధరను ప్రకటించడంతో పాటుగా చెరుకు రైతులకు దేశంలో ఏఫ్యాక్టరీ ఇవ్వని రీతిలో పలు ప్రోత్సాహలను ఎండీ. నామా కృష్ణయ్య ప్రకటించారు. గురువారం కృష్ణయ్య ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ పలు విషయాలను వెల్లడించారు. 2025-26 క్రషింగ్ సీజన్‌కు 85 వేల టన్నుల చెరుకు మాత్రమే ఉందన్నారు. పోయిన సారి వర్షాలు లేకపోవడం, నీరు సరిగా అందకపోవడంతో చెరకు తోటలు దెబ్బతిని దిగుబడులు తగ్గిపోయాయన్నారు. ధాన్యానికి బోనస్ ప్రకటించటంతో రైతులు వరి పంటవైపు మళ్లడంతో చెరకు సాగు తగ్గిందన్నారు. ప్రస్తుతం చెరకు సాగుకు అన్ని వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉంటడంతో రైతులు పెద్ద సంఖ్యలో చెరకు వైపు మొగ్గుతారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. 2026-27 క్రషింగ్ సీజన్‌కు 4,620 ఎకరాల్లో చెరుకు పంట సాగును లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నామన్నారు. 2వేల ఎకరాల్లో పిలక తోటలు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. 2026-27 క్రషింగ్ సీజన్‌కు 3లక్షల మెటిక్ టన్నుల చెరకు గానుగ లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.

చెరుకు మద్దతు ధర మెట్రిక్‌టన్నుకు రూ.3758.35లు

అన్ని రకాల రాయితీలతో కలిపి 2025-2026 క్రషింగ్ సీజన్‌కు చెరుకు మె..టన్నుకు రూ.3758.35లను ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటేరూ.210 అదనం అని చెప్పారు. 2025-26 సీజన్‌కు చెరుకు నాటే రైతులకు ఎకరాకు 3మె.టన్నుల విత్తనం ఉచితంగా ఇవ్వనున్నట్లు ప్రకటించారు. పిలక తోటల్లో ఉన్న ఖాళీలను(గ్యాప్ ఫిల్లింగ్) వేసుకోవటానికి ఎకరాకు 500 మొక్కలు ఉచితంగా ఇస్తామన్నారు.

రైతులకు ప్రోత్సాహకాలు...

రైతుల్లో పోటీతత్వం పెంచటానికి దేశంలోనే ఏపంచదార కర్మాగారం ఇవ్వని విధంగా పలు ప్రోత్సాహకాలను కృష్ణయ్య ప్రకటించారు. అధిక ఉత్పాదక విభాగం, అత్యధిక చెరుకు సరఫరా చేయు విభాగం, ఆధునిక పద్ధతుల్లో చెరకు సాగుచేసి అందరి కంటే ఎక్కువ చెరకును పండించి ఫ్యాక్టరీకి సరఫరా చేయు విభాగం, యాంత్రీకరణ పద్ధతిలో చెరుకును సాగు చేసి ఎక్కువ చెరకును సరఫరా చేయు విభాగం, ప్రదర్శనా క్షేత్రాల విభాగంలో సాగు చేసి అధిక దిగుబడి సాధించిన రైతుల విభాగాలుగా ఏర్పాటు చేశామని, ఒక్కొక్క విభాగంలో మొదటి బహుమతిగా రూ.లక్ష, ద్వితీయ బహుమతిగా రూ.50వేలు, తృతీయ బహుమతిగా రూ.25వేలు అందచేయనున్నట్లు చెప్పారు.

రైతుల శ్రేయస్సే లక్ష్యంగా పని చేస్తున్నాం

● కృష్ణయ్య, మధుకాన్ ఎండీ



రైతుల శ్రేయస్సే లక్ష్యంగా మధుకాన్ యాజమాన్యం పని చేస్తున్నాం. ఫ్యాక్టరీ పూర్తిగా నష్టాల్లో నడుస్తున్నప్పటికీ, రైతు కుటుంబం నుంచి వచ్చిన తాము, రైతుల కష్ట, నష్టాలు తెలుసును కాబట్టే, కేవలం రైతును దృష్టిలో పెట్టుకుని మాత్రమే ఫ్యాక్టరీని నడుపుతున్నామన్నారు. కో-జెన్, ఇథనాల్ ఫ్యాక్టరీలు లేకపోతే చెరుకు బిల్లులు కూడా చెల్లించలేని పరిస్థితున్నారు. వరి ధాన్యానికి ఇచ్చినట్లుగా చెరుకు మె.టన్నుకు సైతం రూ.500 బోనస్‌గా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరాం. ఫ్యాక్టరీ యాజమాన్యం రైతు శ్రేయస్సును కోరుకుంటున్న విధంగా రైతు లు ఫ్యాక్టరీ అభివృద్ధిని కోరుకుంటూ పెద్ద మొత్తంలో చెరకును నాటాలని కోరారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ఖమ్మంక్రైం, అక్టోబరు16(ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పోలీసుశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని పోలీసు కమిషనర్ సునీల్‌దత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబరు 28లోపు సమర్పించాలని కోరారు. ఉత్తమ ప్రతిభచూపిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయిలో ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రథమ, ద్వితీయ, తృతీయస్థానాల్లో విజేతలకు బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. డ్రగ్స్ నివారణ-పోలీసుల పాత్ర, విద్యార్థులు డ్రగ్స్ నుంచి ఎలా దూరంగా ఉండాలనే అంశంపై వ్యాసరచనపోటీలు ఉంటాయని తెలిపారు. వివరాలకు 8712659256 నెంబరులో సంప్రదించాలని కోరారు.

పరీక్షలకు విద్యార్థులను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలి

- భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్


మాట్లాడుతున్న పీవో రాహుల్

భద్రాచలం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో చదివే విద్యార్థులను పదో తరగతి పరీక్షలకు పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని భద్రాచలం ఐటీడీఏ పీవో బి.రాహుల్ అన్నారు. గురువారం ఐటీడీఏ సమావేశ మందిరంలో జరిగిన హెచ్ఎం, వార్డెన్లతో జరిగిన సమీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాలలకు ఏమైనా మరమ్మతులుంటే వెంటనే చేయించుకోవాలని సూచించారు. పనికి రాని భవనాలను ఏమైనా ఉంటే వాటి వివరా లు సేకరించి తనకు సమర్పించాలని అన్నారు. డైలీవేజ్ వర్కర్లు సమ్మెలో ఉన్నందున ఈ నెల 20వ తేదీ వరకు వారు విధుల్లో చేరకపోతే ప్రతి పాఠశాలలో కొత్తగా డైలీవేజ్ వర్కర్లను నియమించుకునేందుకు ఆదేశాలిస్తామని తెలిపారు. అలాగే విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రతి పాఠశాలలో మెడికల్ కిట్లు సరఫరా చేసినందున వాటిని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డీడీ అశోక్, ఈఈ మధుకర్, జీసీసీ డీఎం సమ్మయ్య, ఏసీఎంవో రమేష్, ఏటీడీవోలు చంద్రమోహన్, భారతీదేవిలు పాల్గొన్నారు.

టీచింగ్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మంఖానాపురంహవేలి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జిల్లాలో నడుస్తున్న మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలల నందు ఖాళీగా ఉన్న టీచింగ్ పోస్టులకు ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పని చేయుటకు ఆసక్తి గల వారు అక్టోబరు 22 లోపు దరఖాస్తు సమర్పించాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి ఎండీ. ముజాహిద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సత్తుపల్లి బాయ్స్ నందు జనరల్ టీజీటీ హిందీ, ఖమ్మం బాయ్స్ నందు జనరల్ జేఎల్ జువాలజీ, మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకునేలా ఖమ్మం బాలికల జూనియర్ కళాశాల నందు జేఎల్. ఫిజిక్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అన్నారు. సంబంధిత పత్రాలను మైనారిటీ గురుకుల పాఠశాలలు, కళాశాలల నందు అక్టోబరు 17 నుంచి అక్టోబరు 22 లోపు దరఖాస్తులు సమర్పించాలని సూచించారు.

16న కమ్మ సంఘం వన సమారాధన

- ఖమ్మం నగరంలోని చెరుకూరివారి తోటలో నిర్వహణ
- హాజరుకానున్న మంత్రి తుమ్మల


మాట్లాడుతున్న సంఘం నాయకులు

ఖమ్మంఖానాపురంహవేలి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో నవంబరు 16న కార్తీక మాస వనసమారాధన నిర్వహిస్తున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. గురువారం నగరంలోని స్వర్ణ భారతి కల్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. సంఘం అధ్యక్షుడు కొల్లు రఘు సత్యనారాయణ, కార్యదర్శి చావా రాములు మాట్లాడుతూ వనసమారాధన ఏర్పాట్లు వేగంగా పూర్తి చేయడానికి కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ వనసమారాధన ఐక్యత, సోదరభావానికి చిహ్నంగా నిలుస్తుందని అన్నారు. ఈసారి వనసమారాధన ఖమ్మం నగరంలోని గొల్లగూడెం రోడ్‌లోని చెరుకూరి వారి తోటలో అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాత మధు, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు, ఖమ్మం మేయర్ పునుకుల్ల నీరజ, గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఇరిగేషన్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్ఏ కొండబాల కోటేశ్వరరావు, టీజీవో అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు పాటు రాష్ట్ర సంఘం పెద్దలు, ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. వనసమారాధన సందర్భంగా కమ్మ సమాజానికి చెందిన ప్రతిభావంతులైన విద్యార్థులను సన్మానించడం, సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వడం, యువతకు మార్గదర్శక ఉపన్యాసాలు ఏర్పాటు చేయడం కూడా కార్యక్రమంలో భాగమని తెలిపారు. ఖమ్మం నగరంతో పాటు పరిసర ప్రాంతాల కమ్మ సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారని, ఈ వనసమారాధన సమాజ ఐక్యతను మరింత బలపరచే వేదికగా నిలుస్తుందని అన్నారు.

ఈ వనసమారాధనకు టాలీవుడ్‌కు చెందిన పలువురు సినీ ప్రముఖులు హాజరుకానున్నారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కర్నాటి రమాదేవి, జాయింట్ సెక్రటరీ వజ్జా శ్రీనివాసరావు, కోశాధికారి తుళ్లూరి నిర్మలకుమారి, కార్యవర్గ సభ్యులు మోతుకూరి సత్యనారాయణ, కోలేటి నవీన్, మేదరమెట్ల స్వరూపరాణి, నల్లమల ఆనంద్, నంబూరి సత్యనారాయణ ప్రసాద్, డాక్టర్ పోతినేని భూమేశ్వర్ రావు, తుమ్మలపల్లి నాగేశ్వరావు, తాళ్ళూరి మురళీకృష్ణ, బండి రవికుమార్ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెరువులో పడి వ్యక్తి మృతి


నందు మృతదేహం

బూర్గంపాడు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): చెరువులో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం తాళ్లగొమ్మూరులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...బూర్గంపాడు మండల పరిధిలోని తాళ్లగొమ్మూరుకు చెందిన దరావత్ నందు(40) గత కొంత కాలం గా మానసిక స్థితి సరిగా లేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. బుధవారం సాయంత్రం ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు బంధువుల దగ్గర ఆరా తీసిన ఫలితం లేదు. గురువారం తాళ్లగొమ్మూరు వైకుంఠధామం సమీపంలోని ఓ చెరువు వద్ద వ్యక్తి మృతదేహన్ని గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు, బాధిత కు టుంబసభ్యులు అక్కడకు చేరుకుని నందు మృతదేహంగా గుర్తించారు. మృతుడికి భార్య, ఇరువురు కుమారులు ఉన్నారు. మృతుడి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

గుండెపోటుతో కండక్టర్..


సైదులు(ఫైల్)

దుమ్ముగూడెం అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): భద్రాచలం ఆర్టీసీ డిపో కండక్టర్ బి.సైదులు(48) గురువారం విధులు నిర్వర్తిస్తున్న క్రమంలో గుండె పోటుతో మృతిచెందారు. భద్రాచలం-వెంకటాపురం విధుల్లో ఉండగా, మండలంలోని ములకపాడు సమీపాన సైదులు గుండెపోటుతో తీవ్ర అస్వస్థతకు లోనయ్యాడు. వెంటనే ములకపాడు పీహెచ్‌సీకు తరలించారు. అతడి పరిస్థితి విషమంగా ఉండడంతో భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. సైదులు సుమారు నెలన్నర క్రితం మధిర డిపో నుంచి భద్రాచలానికి బదిలీపై వచ్చారు. మృతుడి స్వస్థలం మధిర మండలం వంగవీడు గ్రామం. మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు.

డీసీఎంను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

- 8మంది ప్రయాణికులకు గాయాలు


క్షతగాత్రులను 108ద్వారా ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం

కొణిజర్ల, అక్టోబరు16(ఆంధ్రజ్యోతి): డీసీఎం ఐసర్ వ్యాన్ గుంతలు ఉండడంతో బ్రేక్ వేయడంతో దాని వెనుకనే వస్తున్న ఆర్టీసీ బస్సు డీసీఎం వ్యాన్ ఢీకొంది. ఈప్రమాదంలో ఆర్టీసీ బస్సులోని 8మంది ప్రయాణీకులకు గాయాలయ్యాయి. ఈఘటన మండల కేంద్రం కొణిజర్ల పోలీసుస్టేషన్ సమీపంలో గురువారం జరిగింది. ఎస్ఐ సూరజ్ కథనం ప్రకారం.. మణుగూరు నుంచి ఖమ్మం వస్తున్న ఆర్టీసీ బస్సు కొణిజర్ల సమీపంలో దాని ముందే ఖమ్మం వైపు వస్తున్న డీసీఎం ఐసర్ వ్యాన్‌ను ఢీకొంది. డీసీఎం వ్యాన్ డ్రైవర్ గుంతలు ఉండడంతో బ్రేక్ వేయడంతో దాని వెనకనే వస్తున్న ఆర్టీసీ బస్ వ్యాన్‌ను ఢీకొట్టాడు. బస్సు ముందు భాగం దెబ్బతిన్నది. బస్సులో ప్రయాణీస్తున్న భూక్యా లక్ష్మి, వడ్డెగిరి, వేము వాణి, కొత్తకొండ బిక్షపతి, గట్ల ఉప్పలయ్య, కోటి భాస్కర్, భూక్యా బిందు, పసుపులేటి భవానీలకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను రెండు 108ల ద్వారా ఖమ్మం తరలించారు. ఆర్టీసీ బస్సు నిర్లక్ష్యంతోనే ప్రమాదం జరిగిందని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

బస్సు కింద పడిన స్కూటీ...

నేలకొండపల్లి: నేలకొండపల్లి పీఎస్సార్ సెంటర్లో పెను ప్రమాదం తప్పింది. కోదాడ నుంచి-ఖమ్మం వైపు వెళుతున్న బస్సు నేలకొండపల్లి పీఎస్సార్ సెంటర్లో స్కూటీ మీదకు వెళ్లింది. స్కూటీపై ఉన్న వ్యక్తి అప్రమత్తమై కిందికి దూకడంతో ప్రమాదం తప్పిపోయింది.

ఆర్థిక ఇబ్బందులతో..
స్నేహితుల ఆత్మహత్యాయత్నం

- మద్యం తాగి.. ఆ పై గడ్డి మందుతో..
- ఆస్పత్రిలో మృత్యువుతో పోరాడుతున్న ఇద్దరు మిత్రులు


ఆత్మహత్యకు పాల్పడిన జాని, రాము(ఫైల్)

ఎర్రుపాలెం, అక్టోబరు16 (ఆంధ్రజ్యోతి) : ఆర్థిక ఇబ్బందులు తాళలేక ఇద్దరు మిత్రులు ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఘటన ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం మొలుగుమాడులో బుధవారం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే.. మమొలుగుమాడు గ్రామానికి చెందిన షేక్ జానీసాహెబ్ (34), ఆముదాల రాము(23) ఇద్దరు మిత్రులు. జానీ సాహెబ్ వ్యవసాయం చేస్తూ ఆటో నడుపుతుంటాడు. రాము బార్బర్ వృత్తి చేస్తూ ఖాళీ సమయంలో ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. జానీకి తన ఉమ్మడి కుటుంబంలో ఉన్న 3 ఎకరాల మాగాణితో పాటు గత కొన్నేళ్లుగా 7 ఎకరాల్లో కౌలు వ్యవసాయం చేస్తున్నాడు. అయితే గత కొన్నేళ్లుగా పెట్టుబడి పెట్టి వ్యవసాయంలో నష్టపోతున్నాడు. చాలా కాలం నుంచి జానికి, రాముకి మంచి స్నేహం ఉంది. వ్యక్తిగత పనుల్లో ఒకరికొకరు సహాయం చేసుకుంటుంటారు. ఈ నేపథ్యంలో తనకు అప్పుల బాధలు ఎక్కువయ్యాయని, అప్పులు ఇచ్చిన వారు వేధిస్తున్నారని గత కొంతకాలంగా రాము ఫోన్ వాడకుండా పక్కన పెట్టాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి ఇద్దరు గ్రామశివారులో మద్యం తాగుతూ.. ఒకరి బాధలు మరొకరు చెప్పుకున్నారు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోలేమని నిర్ణయించుకొని.. అప్పటికే తాగుతున్న మద్యంలో గడ్డి మందు కలుపుకుని రాముతో పాటు షేక్ జానీ సాహెబ్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ క్రమంలో గడ్డిమందు తక్కువగా తాగిన రాముకు వాంతులు కాగా.. భయంతో గ్రామానికి వచ్చి మరో స్నేహితుడికి తాము ఇద్దరం పురుగుమందు తాగిన విషయాన్ని తెలిపాడు. సదరు స్నేహితుడు వెంటనే ఈ విషయాన్ని ఇద్దరు కుటుంబ సభ్యులకు తెలపగా.. వెంటనే వారిద్దరినీ చికిత్స నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా.. వీరిద్దరి ఆత్మహత్యాయత్నానికి కారణం ఆర్థిక ఇబ్బందులేనా!? లేక ఇతర కారణాలు ఏవైనా ఉన్నాయా !? అని గ్రామస్థులు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలియా ల్సి ఉంది. కాగా.. జానికి భార్య కుమారుడు, కుమార్తె ఉండగా.. రాము అవివాహితుడు. ఆ ఇద్దరి మిత్రులలో జాని పరిస్థితి విషమంగా ఉంది.

15 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత


ఆసుపాకలో పట్టుబడిన రేషన్ బియ్యం

అశ్వారావుపేట రూరల్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): అక్రమంగా నిల్వ ఉంచిన 15 క్వింటాల ప్రజాపంపిణీ బియ్యాన్ని సివిల్ సప్లయ్ అధికారులు గురువారం పట్టుకున్నారు. మండలంలోని ఆసుపాక గ్రామానికి చెందిన తాడేపల్లి ఆనందరావు నివాసంలో అక్రమంగా బియ్యాన్ని నిల్వ ఉంచారనే సమాచారంతో డీటీ ప్రభాకరరావు దాడులు నిర్వహించారు. దాడుల్లో ఆరు క్వింటాల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. జమ్మిగూడెంలో భీమవరపు గంగరాజు అనే వ్యక్తి కూడా ఇంట్లో బియ్యాన్ని నిల్వ ఉంచారనే సమాచారంతో దాడులు జరిపారు. దాడుల్లో 9 క్వింటాల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. రేషన్ బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన ఇద్దరిపైనా 6ఏ కింద కేసులు నమోదు చేయటం జరిగిందని డీటీ ప్రభాకరరావు తెలిపారు.

రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య

ఖమ్మం క్రైం, అక్టోబరు16:(ఆంధ్రజ్యోతి): రైలు కింద పడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం ఖమ్మం రైల్వేస్టేషన్ పరిధిలో జరిగింది. రామన్నపేటకు చెందిన మునిగంటి నాగాచారి(45) అను వ్యక్తి కొత కాలంగా అనారోగ్య సమస్యతో ఇబ్బందులు పడుతున్నాడు. దీంతో రామన్నపేట సమీపంలో రైల్వే ట్రాక్ పై గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. జీఆర్పీ పోలీసులు సంఘటన స్థలం వద్ద మృతుడి వివరాలు సేకరించారు. అనంతరం అన్నం శ్రీనివాసరావు సహకారంతో మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

ఉరివేసుకొని యువకుడు ....

చుంచుపల్లి: ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన కొత్తగూడెం టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. టూ టౌన్ సీఐ ప్రతాప్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని గౌతమ్‌పూర్ ప్రాంతానికి చెందిన ప్రకాశ్ శంకువార్ కుమారుడు శంఖవార్ కార్తీక్(25) ఏ పని చేయకుండా మద్యానికి బానిసైనాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని సర్వజన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు ఎస్ఐ మనీషా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

గంజాయి పట్టివేత

ఖమ్మంక్రైం, అక్టోబరు16(ఆంధ్రజ్యోతి): నగరంలోని కస్బాబజార్‌ల్ టిఫిన్‌సెంటర్ నడిపిస్తున్నట వ్యక్తి వద్ద నుంచి 60గ్రామాలు గంజాయిని వన్‌టౌన్ పోలీసులు గురువారం స్వాధీనం చేసుకున్నారు. కలకత్తాకు చెందిన కోపిల్ షేక్ అనే వ్యక్తి గత కొన్నేళ్లుగా ఖమ్మంలో కస్బాబజార్‌లో నివాసం ఉంటూ ఓ టిఫిన్‌సెంటర్ నడిపిస్తున్నాడు. కొంతకాలంగా గం జాయికి అలవాటు పడి వేరు ప్రాంతంనుంచి కొనుగోలు చేసి ఖమ్మంలో పలువురికి అమ్ముతు, సేవిస్తూ ఉన్నాడు. సమాచారం తెలుసుకున్న వన్‌టౌన్ పోలీసులు అతడిని తనిఖీచేయగా 60గ్రాముల గంజాయి దొరికింది. దీంతో అతనిపై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

గురుకుల కళాశాల విద్యార్థిని ఆత్మహత్యాయత్నం

భద్రాచలం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని గిరిజన బాలికల గురుకుల కళాశాలలో సీఈసీ ప్రథమ సంవత్సరం చదువుతున్న ఓ విద్యార్థిని బుధవారం రాత్రి ఎలకలమందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడింది. గమనించిన తోటి విద్యార్థినులు, కళాశాల సిబ్బంది ఆమెను వెంటనే భద్రాచలం ప్రభుత్వ ఏరియా వైద్యశాలకు తరలించారు. దసరా సెలవులకు వెళ్లి వచ్చినప్పటి నుంచి ఆ విద్యార్థిని ముభావంగా ఉన్నట్టు తెలిసింది. కాగా.. విద్యార్థిని ఆత్మహత్య యత్నానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

నకిలీ వేబిల్లులతో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యక్తుల అరెస్ట్

- వివరాలు వెల్లడించిన మణుగూరు డీఎస్పీ


వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ వంగా రవీందర్‌రెడ్డి

అశ్వాపురం అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): మణుగూరు మండలం రామానుజవరం ఇసుకరీచ్ నుంచి నకిలీ వేబిల్లులతో ఇసుకఅక్రమరవాణా చేస్తున్న ఆరుగురు వ్యక్తులను అశ్వాపురం పోలీసులు అరెస్ట్ చేశారు. సంఘటనకు సంబంధించిన వివరాలను గురువారం అశ్వాపురం పోలీసు స్టేషన్‌లో మణుగూరు డీఎస్పీ వంగా రవీందర్‌రెడ్డి వెల్లడించారు. ఈనెల 8న మండల పరిధిలోని జగ్గారం క్రాస్ రోడ్‌లో అశ్వాపురం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగా టీఎస్30టీఏ6498 నెంబరుగల ఇసుకలారీ రాగా లారీ డ్రైవర్ నాతి రాములు వేబిల్లును చూయించాడు. దీనిపై అనుమానం వచ్చిన పోలీసులు నిలదీయగా నకిలీ వేబిల్లు అని హైదరాబాద్‌కు చెందిన లారీ యజమాని కర్నాటి శివశంకర్ ఇచ్చాడని తెలిపాడు. దీంతో పోలీసులు లారీని సీజ్‌చేసి కేసు నమోదు చేశారు. అనంతరం విచారణలో రామానుజారం ఇసుక ర్యాంపులో టీజీఎండీసీకి చెందిన ముగ్గురు ఉద్యోగులు దగ్గు నిఖిల్‌దీప్, నాగల్లి మధు, బుల్లెద్దు అనిల్ అనువారు డీడీ లేకుండా ఇసుకలోడ్ చేశారని, ర్యాంపు సూపర్‌వైజరు సతీష్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎక్స్‌కవేటర్ డ్రైవర్ ఇరగదిండ్ల ఉపేందర్ లారీకి లోడ్ చేశాడని విచారణలో తేలింది. దీంతో హైదరాబాద్ హయత్‌నగర్‌లోని కర్నాటి శివశంకర్‌ను అదుపులోకి తీసుకోగా నకిలీ వేబిల్లులు తానే తయారు చేసే విషయం ఒప్పుకున్నాడని తెలిపారు. ప్రింటర్, ల్యాపుటాప్, ఇసుకరీచ్‌కు సంబంధించిన స్టాంపులను పోలీసులు స్వాధీనపర్చుకున్నారు. భువనగిరి జిల్లా సంస్థాన్‌నారాయణపురం మండలం పుట్టపాకకు చెందిన కిరణ్ తనకు నకిలీ వేబిల్లుల తయారీ నేర్పించాడని తెలిపాడు. నకిలీ వేబిల్లులతో పలుమార్లు ఇసుక అక్రమరవాణా చేశామని శివశంకర్ ఒప్పుకోవడంతో శివశంకర్‌తో పాటు, సంస్థాన్‌నారాయణపురం మండలం జనగాంకు చెందిన డ్రైవర్ నాతిరాములు, మహబూబాబాద్ మండలం బ్రాహ్మణపల్లికి చెందిన హిటాచి డ్రైవర్ ఇరగాదిల్ల ఉపేందర్, హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామానికి చెందిన దగ్గు నిఖిల్‌దీప్, మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అమీన్‌పురాకు చెందిన నాగేల్లి మధు, అదే గ్రామానికి చెందిన బుల్లెద్దు అనిల్‌లను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని పేర్కొన్నారు. కిరణ్, సతీష్‌రెడ్డి, సుర్వే శ్రీకాంత్ పరారీలో ఉన్నట్లు డీఎస్పీ తెలిపారు. సమావేశంలో అశ్వాపురం సీఐ జి.అశోక్‌రెడ్డి, ఎస్ఐ రాజేష్‌లు పాల్గొన్నారు.

ఏరుగట్లలో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల వద్ద ఘర్షణ

పెనుబల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏరుగట్ల గ్రామంలో గతంలో నిర్మించిన 79డబూల్‌బెడ్‌రూం ఇళ్లు లబ్ధిదారులకు కేటాయించగా, స్థలాలు ఇచ్చిన తమకు ఇళ్లు కేటాయించలేదని డబుల్‌బెడ్‌రూం ఇళ్లలోకి వెళ్లేందుకు ప్రయత్నించగా ఇరువర్గాల మధ్య గురువారం ఘర్షణ వాతావరణం నెలకొంది. తహసీల్దార్ శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో ఇళ్ల కేటాయింపులో స్థలాలు ఇచ్చిన వాళ్ల తమకు అన్యాయం జరుగుతుందని జిల్లా అధికారులకు సమాచారం అందించి విచారణ జరిపిస్తామని తెలిపారు. ఇండ్లస్థలాలు 15మంది ఇవ్వగా వారిలో పదిమందికి ఇళ్లు కేటాయించగా మరో ఐదుగురికి మాత్రం ఇళ్లు కేటాయించలేదు. ఈ నేపథ్యంలో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. వీఎంబంజర్ ఎస్ఐ వెంకటేష్ ఇరువర్గాలను సముదాయించి అధికారులు లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించిన తర్వాతనే ఇళ్లలోకి వెళ్లాలని సూచించారు. దీంతో ఇరువర్గాల వారు శాంతించారు.


ఇరువర్గాలతో మాట్లాడుతున్న ఎస్ఐ వెంకటేష్

పోలీసులను గాయపరిచిన వ్యక్తిపై కేసు నమోదు

పాల్వంచ, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): అకారణంగా పోలీసుల విధులకు ఆటంకం కలిగించడమే కాక, వారిపై దాడి చేసి గాయపరచిన వ్యక్తిపై పాల్వంచ టౌన్ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. జయమ్మకాలనీకి చెందిన జట్‌పట్ రమేష్ బుధవారం రాత్రి మద్యం మత్తులో స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తూ దుర్గాప్రసాద్ అనే వ్యక్తిపై దాడికి సిద్ధపడ్డాడు. దీంతో దుర్గాప్రసాద్ 100కు డయల్ చేశాడు. సంఘటనా స్థలానికి చేరుకున్న కానిస్టేబుల్, హోంగార్డులు అతనిని వారించడానికి ప్రయత్నించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయింది. అదే క్రమంలో రమేష్ సదరు కానిస్టేబుల్, హోంగార్డులపై రాళ్లు రువ్వడంతో వారిరువురూ గాయపడ్డారు. స్థానికులు వారిని పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులను గాయపరచిన రమేష్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని పాల్వంచ టౌన్ ఎస్ఐ సుమన్ తెలిపారు.



ఆంధ్రజ్యోతి KHAMMAM CITY

శుక్రవారం 17 అక్టోబరు 2025

● ఖమ్మం ● రఘునాథపాలెం
● ఖమ్మం రూరల్
● తిరుమలాయపాలెం
● కూసుమంచి
● నేలకొండపల్లి ● కామేపల్లి

ఖమ్మం సిటీ

ZONE 6

కొలిక్కి వచ్చిన వీధివ్యాపారుల పంచాయితీ

- రూ.10వేల డిపాజిట్లు చెల్లిస్తున్న వ్యాపారులు
- 110 మంది నుంచి రూ.10 లక్షలకు పైగా సేకరణ



డిపాజిట్లు సేకరిస్తున్న మార్కెట్ ఈవో శివరామకృష్ణ

ఖమ్మంకార్పొరేషన్,అక్టోబరు16(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలోని వీధివ్యాపారుల పంచాయితీ వీడిపోతుంది. ఐదేళ్లుగా పైసా అద్దెలు ఇవ్వకుండా వీధివ్యాపారుల ప్రాంగణంలో అమ్మకాలు జరిగాయి. అయితే ఇటీవల ఈ ప్రాంగణాన్ని అభివృద్ధి చేశారు. మార్కెట్‌ను పునఃనిర్మాణ దిశగా ఖమ్మం నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య చర్యలు చేపట్టారు. మార్కెట్‌లోని దుకాణాలను డిజిటల్ జీయో ట్యాగింగ్ చేయించి 210 దుకాణాలను గుర్తించారు. వాటికి నెంబర్లు కేటాయించారు. తర్వాత అధికారులు ఒక్కోదుకాణానికి రూ.10 వేలు డిపాజిట్ నిర్ణయించారు. అయితే డిపాజిట్ చెల్లింపుపై వారం రోజులుగా పంచాయతీ కొనసాగుతుంది. ఒకేకుటుంబంలోని వారు ఒకే దుకాణం నిర్వహించే వారు ముందుగా వచ్చి తమ దుకాణాలకు రూ.10వేల చొప్పున డిపాజిట్లు చెల్లించారు. కానీ ఇదేమార్కెట్‌లోని కొంతమంది బినామీలు మాత్రం ఐదుకు పైగా దుకాణాలు ఉండటంతో వారిలోని కొందరు డిపాజిట్ తగ్గించాలని వారంరోజులుగా ఖమ్మం నగర పాలక సంస్థ అధికారుల చుట్టూ సిఫారసులు చేస్తూ తిరిగారు. అయితే కేఎంసీ అధికారులు అందుకు అంగీకరించలేదు. దివ్యాంగులకు మాత్రం రూ.5వేలు డిపాజిట్ సడలింపు ఇచ్చారు. దీంతో గురువారం వీధివ్యాపారులు డిపాజిట్లు చెల్లించేందుకు ముందుకు వచ్చారు. గురువారం ఉదయం వరకు కేఎంసీ చుట్టు తిరిగిన వ్యాపారులు మధ్యాహ్నం కాగానే రూ.10వేల చొప్పున డిపాజిట్లు చెల్లించారు. దీంతో 110మంది వ్యాపారుల నుంచి రూ.10.50 లక్షలకుపైగా డిపాజిట్లు వచ్చినట్లు సమాచారం.

అమ్మవారి విగ్రహాల తరలింపు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఖమ్మంఖానాపురంహవేలి, అక్టోబరు16(ఆంధ్రజ్యోతి): దేవినవరాత్రుల నేపథ్యంలో అమ్మవారి విగ్రహాల అమ్మకాలు జరిపారు.. అనంతరం మిగిలిన విగ్రహాలను వ్యాపారులు రోడ్లవెంట వదిలేసి వెళ్లారు. ఈనేపథ్యంలో బుధవారం 'అమ్మలను వదిలేశారు' అంటూ ఆంధ్రజ్యోతిలో ఓ కథనాన్ని ప్రచురించటం తెలిసిందే.. దీంతో అధికారులు గురువారం రోడ్ల వెంట ఉన్న అమ్మవారి విగ్రహాలను లారీల్లో తరలించారు. తీసుకెళ్లిన విగ్రహాలను సురక్షిత ప్రాంతాల్లో ఏర్పాటు చేశారు.

ఎర్రగడ్డకు మతిస్థిమితంలేని వ్యక్తులు

ఖమ్మంఖానాపురంహవేలి, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): నగరంలోని అన్నంఫౌండేషన్‌లో కొంతకాలంగా గుర్తుతెలియని మతిస్థిమితంలేని ఆరుగురిని మెరుగైన వైద్యంకోసం గురువారం హైదరాబాదు ఎర్రగడ్డ మానసిక వైద్యశాలకు తరలించారు. ఖమ్మంటుటౌన్ పోలీసుల ద్వారా ప్రభుత్వ వైద్యసేవల అనంతరం కోర్టు అనుమతితో టుటౌన్ పోలీసుల ఎస్కార్టుతో హైదరాబాదు తరలించారు.

నేరదర్యాప్తులో ఆధారాలు చాలా కీలకం

సీపీ సునీల్ దత్



ఫింగర్ ప్రింట్ యూనిట్ కార్యాలయాన్ని పరిశీలిస్తున్న సీపీ

ఖమ్మంక్రైం, అక్టోబరు16:(ఆంధ్రజ్యోతి): నేరదర్యాప్తులో ఆధారాలు చాలా కీలకమని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్ అన్నారు. నగరంలోని సీపీ కార్యాలయ ఆవరణంలో ఆధునికరించిన ఫింగర్‌ప్రింట్ యూనిట్ కార్యాలయాన్ని సీపీ గురువారం సందర్శించారు. నేరపరిశోధనలో ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుంటూ ఫింగర్ ప్రింట్ యూనిట్లలోని కార్యచరణను వేగవంతం చేయడానికి ఆటోమెటిక్ సిస్టమ్‌లను ఉమయోగిస్తున్నట్టు తెలిపారు.ఈకార్యక్రమంలో ఏడీసీపీ ప్రసాదరావు,ఏసీపీ సుసిల్‌సింగ్ క్లూస్ టీమ్ సీఐ నరేష్, ఆర్ఐ కామరాజు, సురేష్, బాలాజీ ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



మూడురోజులుగా బోన్‌లో ఉన్న వానరాలు

వానరాల ఆక్రందన

- మూడు రోజులుగా బందిఖానాలో 250 కోతులు
- కేఎంసీ అధికారుల సంతకాలు కాలేదని బోన్‌లో నిరీక్షణ
- తాగునీరు, తిండిలేక విలవిల

ఖమ్మంకార్పొరేషన్, అక్టోబరు16(ఆంధ్రజ్యోతి): ఆచెట్టు మీద.. ఈకొమ్మ మీద ఆడుతూ వాటికి దొరికిన ఆహారం తింటూ ప్రకృతి ఒడిలో స్వేచ్ఛగా తిరిగే వానరాలు బందీఖానాలో విలవిల్లాడుతన్నాయి. మూడు రోజులుగా ఆమూగజీవాలు మృత్యు పోరాటమే చేస్తున్నాయి. ఇందుకు ఎంతో బాధ్యత కలిగిన ఖమ్మం నగర పాలక సంస్థ అధికారుల బాధ్యతా రహిత్యమే అంటూ నగర ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం నగరంలో కోతుల బెడద ఎక్కువగా ఉందని ప్రజల ఫిర్యాదులు వచ్చాయి. ఈనేపథ్యంలో మూడురోజుల క్రితం ఇతర రాష్ట్రాల వారిని పిలిపించి 6వడివిజన్ ప్రాంతంలోని 250 వానరాలను పట్టించారు. వాటిని బోన్‌లో పెట్టారు. కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే వాటిని ఏదైనా అటవీ ప్రాంతంలో వదిలి వేయాల్సి ఉంటుంది. కానీ కోతుల పట్టుకున్న వారికి కేఎంసీ అధికారుల సమయం ఇవ్వలేదు. దీంతో పట్టుకున్న వానరాలను మూడు రోజులుగా ప్రశాంతినగర్‌లోని ఓ ప్రాంతంలోని బోన్‌లో ఉంచారు. పాపం మూగజీవాలు తాగేందుకు నీళ్లు లేక తినేందుకు ఆహారం లేక మూడు రోజులుగా మృత్యువుతో పోరాడుతున్నాయి. రాత్రింబవళ్లు మూగజీవాలు అరుస్తుండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కేఎంసీ అధికారుల పనితీరు నగరంలో చర్చనీయాంశంగా మారింది.ఈవిషయంపై నగర పాలక సంస్థ పారిశుధ్య పర్యవేక్షకుడు సాంబయ్య స్పందించారు. వానరాలకు ఆహారం, తాగునీరు ఏర్పాటు చేశామని, మరికొన్ని వాటికోసం వీటిని అక్కడే ఉంచామన్నారు. శుక్రవారం అటవీ ప్రాంతంలో వదిలి వేస్తామన్నారు.

అందరూ పోషకాహారం తీసుకోవాలి

- ఏదులాపురం మునిసిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి



సీమంతాలు చేస్తున్న అధికారులు

ఖమ్మంరూరల్, అక్టోబరు16(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్కరు పోషకాహారం తీసుకోవాలి ఏదులాపురం మునిసిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం పోషణ మాసం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ చిరుధాన్యాల ప్రాముఖ్యతను తెలియచేశారు. అనంతరం సీడీపీఓ కమలప్రియ మాట్లాడుతు చిన్నపిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో అందించే బాలామృతం, సంపూర్ణ పోషణ ఆహారంలో మంచి పోషక విలువలు ఉంటాయన్నారు. అనంతరం గర్భిణులకు సీమంతాల వేడుకలు, పిల్లలకు అన్నపాసన్న వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిడబ్ల్యూవో రాంగోపాల్‌రెడ్డి, ఎంపీడీఓ శ్రీదేవి, మండల వైద్యాధికారి బాలకృష్ణ పాల్గొన్నారు.

ఓటరు దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

రాష్ట ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్

ఖమ్మంకలెక్టరేట్, అక్టోబరు16(ఆంధ్రజ్యోతి): పెండింగ్ ఓటరు దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్‌రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్లతో గురువారం రాష్ట్రసీఈఓ సుదర్శన్‌రెడ్డి, ఓటర్ జాబితా సంబంధించి పలుఅంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి.శ్రీజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ఓటరుజాబితా పెండింగ్ దరఖాస్తులు ఎక్కడైనా ఉంటే కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధతో వెంటనే పరిష్కరించాలన్నారు. పెండింగ్ ఫారం 6, 7, 8 దరఖాస్తులకు సంబంధించి, నోటీస్ పీరియడ్ జారీ చేసిన 7రోజులలోగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో ప్రతీపోలింగ్ బూత్ కు బూత్ స్థాయి అధికారి (బీఎల్వో) నియామకం పూర్తి కావాలన్నారు. నూతన ఓటర్లకు ఓటరు ఐడీ కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అనంతరం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులతో మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ 2002లో పేరు నమోదు కాకుండా మిస్ అయిన ఓటర్లు జిల్లాలో ఎంతమంది ఉంటారో పరిశీలించి నివేదిక తయారు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహారావు, వైరాతహసీల్దార్ కేవీ శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఎంఏ. రాజు పాల్గొన్నారు.

మతిలేని అనుమతి!

- డొంకదారిలో ఓ భవన నిర్మాణం
- క్షేత్రస్థాయిలో పరిశీలన లేకుండానే కేఎంసీ అనుమతులు

ఖమ్మంకార్పొరేషన్,అక్టోబరు16(ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలోని కేఎంసీ కార్యాలయానికి సమీపంలోని ఓడొంకదారిలో భవన నిర్మాణానికి కేఎంసీ అధికారులు అనుమతి ఇవ్వటం విమర్శలకు తావిస్తోంది. గతంలో ఇంటికి అనుమతి ఇవ్వాలంటే ఆ ఇంటి స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసేవారు.. ప్రభుత్వ స్థలామా, వాగు, డొంక, రహదారి ఉందా అనే విషయాలను పరిశీలించే వారు. కానీ నేడు ఖమ్మం నగర పాలక సంస్థ అధికారులు పట్టించుకోవటం లేదని విమర్శలు వెలువడుతున్నాయి. అందుబాటులోకి వచ్చిన ఆన్‌లైన్ సాంకేతికంగా ఉన్న అంశాలతో అడ్డగోలుగా అనుమతులు జారీ చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. ప్రజలు ఫిర్యాదులు చేసినా ఆ భవనాలు నిర్మాణాలను కనీసం పనఃపరిశీలన చేయటం లేదు. ఫలితగా ఖమ్మంనగర ప్రజలు కోర్టు మెట్లు ఎక్కాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. కొన్ని కేసుల్లో కేఎంసీ ఉన్నతాధికారులు కూడా హాజరు కావాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

కేఎంసీ కార్యాలయం సమీపంలోనే

ఖమ్మం నగరంలోని కేఎంసీ కార్యాలయానికి కొద్ది దూరంలో ఓ భవన నిర్మాణం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఖమ్మం నగరంలో పూర్వం అనేక అంతర్గత నీటికాల్వలు, డొంకలు ఉన్నాయి. నగరం అభివృద్ధి చెందటంతో కాల్వలు, డొంకలు కనుమరుగు చేసి అక్రమ నిర్మాణాలు జరిపారు. అయితే ఉపేంద్రయ్యనగర్ నుంచి ఖానాపురం హావేలి వరకు ఒక డొంక రహదారి రెవెన్యూ రికార్డుల్లో నమోదు జరిగింది. డొంకను పూడ్చి దశల వారీగా భవనాలు నిర్మాణాలు జరిగాయి. కొంతభాగం ఇటీవల వరకు ఖాళీగానే ఉంది. అయితే కొంత మంది ఆ డొంక దారిలో భవన నిర్మాణానికి కేఎంసీ అధికారులకు దరఖాస్తులు చేయగా వారు అనుమతి జారీ చేశారు. నిర్మాణ పనులు ప్రారంభం కావటంతో స్థానికులు ఇటు రెవెన్యూ, ఆటు కేఎంసీ అధికారులకు రాతపూర్వకంగా ఫిర్యాదులు చేశారు. అయితే కేఎంసీ అధికారులు మాత్రం ఒక్కసారి అనుమతులు జారీ చేశాకా తిరిగి అనుమతులను పునఃపరిశీలన చేసేందుకు ముందుకు రావటం లేదు. అయితే ఇదే రహదారి త్వరలో ఆమోదు కానున్న మాస్టర్ ప్లాన్‌లో 80 అడుగులకు విస్తరణ ప్రతిపాదనలు ఉన్నాయి. ఈ విషయంపై కేఎంసీ పట్టణ ప్రణాళిక అధికారి గంధం వసుంధరను ఆంధ్రజ్యోతి వివరణ కోరగా ప్రస్తుతం అమలులో ఉన్న మాస్టర్ ప్లాన్ మేరకు అనుమతులు జారీ చేశామన్నారు.

పాఠశాలకు ఫర్నిచర్ వితరణ



ఖమ్మంఖానాపురంహవేలి, అక్టోబరు16 (ఆంధ్రజ్యోతి): నగరంలోని కొత్తగూడెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఐరన్‌బీరువాలు, చైర్స్, ఇతరఫర్నిచర్‌ను గురువారం తానా బోర్డు ఆఫ్ డైరెక్టర్ రవి పొట్లూరి వితరణగా అందించారు. పాఠశాల అభివృద్ధికి సహకారం అందించాలని పాఠశాల ఉపాధ్యాయులు కోరగా వెంటనే ఆయన స్పందించారు. వారి అభ్యర్థన మేరకు వీటిని అందజేశారు.

జోస్ అలుక్కాస్ ఆధ్వర్యంలో బెంచీలు



ఖమ్మంఖానాపురం హవేలి,అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): నగరంలోని బాలాజీ నగర్ పాఠశాలకు బంగారం వ్యాపార సంస్థ అయిన జోస్ అలుక్కాస్ రూ.1,52,000 విలువ గల బెంచీలు, డెస్కులు అందించారు. గురువారం హెచ్‌ఎంకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, కార్పొరేటర్ భారతిచంద్రం, కొమరయ్య, రాధాక్రిష్ణ, హస్సేన్, హెచ్‌ఎం ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్‌గా వెంకటేశ్వరరెడ్డి



బాధ్యతలు స్వీకరిస్తున్న వెంకటేశ్వరరెడ్డి

ఖమ్మంఖానాపురంహవేలి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పాలేరు జేఎన్‌టీయూ ప్రిన్సిపాల్‌గా వంగల వెంకటేశ్వరరెడ్డి గురువారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. హైదరబాదు జేఎన్‌టీయూ బోర్డ్ ఆఫ్ స్టడీ డైరెక్టర్‌గా ఉంటూ బదిలీపై వచ్చారు. గత ప్రిన్సిపాల్ రమేష్ కంప్యూటర్ సైన్సు హెచ్‌వోడీగా బదిలీ అయ్యారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

తిరుమలాయపాలెం, అక్టోబరు16 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు చేరాలని ఎంపీడీవో సిలార్‌సాహెబ్ కోరారు. గురువారం తిరుమలాయపాలెంలోని ఎస్టీబాలికల వసతి గృహాన్ని సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. ఈసందర్భంగా ఆయన ఆట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదవి తల్లిదండ్రుల కలల సాకారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమాధికారి పూలన్‌దేవి, పాల్గొన్నారు.

రేపు జరిగే బీసీ బంద్‌కు సహకరించండి

- రాజకీయపార్టీలకు బీసీ సంఘాల నాయకుల వినతి



పార్టీలను నాయకులను కలిసి విన్నవిస్తున్న బీసీ సంఘాల నాయకులు


ఖమ్మంచర్చికాంపౌండ్, అక్టోబరు16(ఆంధ్రజ్యోతి): బీసీ లకు 42శాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18న బీసీ సంఘాల ఆధ్వర్యంలో జరిగే బంద్‌కు సహకరించాలని కోరుతూ గురువారం బీసీ సంఘాల ప్రతినిధులు పలు రాజకీయపార్టీల నాయకులను కలిశారు. బీజేపీ,బీఆర్ఎస్, టీడీపీ, సీపీఐ, సీపీఎం, ఎంఎల్ పార్టీల నాయకులను కలిసి బంద్‌కు సహకరించాలని కోరారు. బీసీల42 శాతం రిజర్వేషన్లపై కోర్టు తీర్పుకు రాష్ట్ర ప్రభుత్వ విధానాలే కారణమన్నారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధిలేదన్నారు. ఏది ఏమైనా బీసీలకు 42శాతం రిజర్వేషన్ ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. ఈనేపథ్యంలో 18న జరిగే బంద్ విజయవంతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు గుండాల కృష్ణ, కూరాకుల నాగభూషణం, బొమ్మా రాజేశ్వరరావు, కూరపాటి వెంకటేశ్వర్లు, కత్తి నెహ్రూ, మేకల సుగుణారావు, పెరుగు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. తొలుత ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ ఎదుట జ్యోతిబాపూలే విగ్రహానికి పూల మాలలువేసి నివాళులర్పించారు.

బీసీ బంద్‌ను జయప్రదం చేయండి

బీసీరిజర్వేషన్లసాధనకోసం ఈనెల18న జరిగే తెలంగాణ రాష్ట్ర బంద్‌ను జయప్రదం చేయాలని బీసీయువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనాస్రపు నాగరామాచారి, యువజన సంఘం ఉపాధ్యక్షుడు యామ రవికుమార్‌లు కోరారు.గురువారం నగరంలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు.

'ఛాంబర్' ఓటర్ల జాబితా విడుదల

ఖమ్మంమార్కెట్, అక్టోబరు16(ఆంధ్రజ్యోతి): 16న జరుగనున్న ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల ఓటర్ల జాబితాను గురువారం వర్తక సంఘ భవన్‌లో విడుదల చేశారు. సర్వసభ్యుల జాబితాతో పాటు, శాఖలు, ఎన్నికల తేదీకి సంబంధించిన ప్రకటనను ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్ని క్రిష్ణారావు, సెక్రెటరీ మెంతుల శ్రీశైలం నోటీసు బోర్డుపై ప్రదర్శించారు. ఎన్నికలలో 18శాఖల నుంచి 1305 మంది ఓటు హక్కును వినియోగించుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘ ఉపాధ్యక్షుడు సోమా నర్సింహరావు, సహాయ కార్యదర్శి మన్నెం క్రిష్ణ పాల్గొన్నారు.



ఫకీర్‌సాహెబ్ ఆశయ సాధనకు కృషి



అన్నదానం చేస్తున్న సంఘం నాయకులు

ఖమ్మంచర్చికాంపౌండ్, అక్టోబరు16 (ఆంధ్రజ్యోతి): తెలంగాణనూర్‌బాషా దూదేకుల ముస్లిం మైనారిటీ సంక్షేమసంఘం ఆధ్వర్యంలో మదర్‌థెరిస్సా ఆశ్రమంలో గురువారం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆ సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు ఫకీర్‌సాహెబ్ వర్థంతి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం రాష్ట్రఅధ్యక్షుడు షేక్ సయ్యద్‌బాషా మాట్లాడుతూ ఫకీర్‌సాహెబ్ ఆశయసాధనకు కృషి చేస్తానని తెలిపారు. బీసీఈని సాధించేంత వరకు పోరాటం సాగిస్తామన్నారు. దూదేకుల కులస్తులకోసం సీఎం రేవంత్‌రెడ్డి అనేక కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మబార్ అసోసియేషన్ అధ్యక్షుడు తొండపు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పనుల నాణ్యతకు సాంకేతికతను జోడించాలి

మేయర్ నీరజ, కమిషనర్ అగస్త్య



రహదారులను పరిశీలిస్తున్న మేయర్ నీరజ, కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం నగరంలో చేపట్టే అభివృద్ధి పనుల నాణ్యతలో రాజీపడొద్దని మేయర్ పునుకొల్లు నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఖమ్మంనగరంలోని పలు అభివృద్ధి పనులను కమిషనర్‌తో కలిసి మేయర్ పరిశీలించారు. మమతారోడ్డులో కోల్డ్‌మిక్స్‌తో నిర్మాణం జరుపుతున్న రహదారి పనులను మేయర్ తనిఖీలు చేశారు. ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈఈ కృష్ణలాల్, డీఈ దరణి పాల్గొన్నారు. తర్వాత ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పారిశుద్య కార్మికులకు సౌకర్యాలను పంపిణీ చేశారు. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, అసిస్టెంట్ కమిషనర్ అనిల్, పారిశుద్య పర్యవేక్షకులు సాంబయ్య పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి చెస్ పోటీల ట్రోఫీల ఆవిష్కరణ

ఖమ్మంఅర్బన్: ఈనెల19న ఖమ్మంలోని టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించబోయే రాష్ట్రస్థాయి చెస్‌పోటీల బహుమతులను మేయర్ పునుకొల్లునీరజ ఆవిష్కరించారు. గురువారం కార్పొరేషన్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఖమ్మం చెస్ సెక్రటరీ రఫీ,పోటీల నిర్వాహకులు టి.వీరన్న, కోచ్‌లు శివకృష్ణ, హుస్సేన్, బి.కావ్య, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగించాలి

- అవసరమైన పరికరాలపై ప్రతిపాదనలు అందించాలి
- కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల పనితీరుపై సమీక్ష



సమీక్షిస్తున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఖమ్మంకలెక్టరేట్, అక్టోబరు16(ఆంధ్రజ్యోతి): మెరుగైన సేవలతో ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగించాలని కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల పనితీరుపై సమీక్షించారు. వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు బాగా పనిచేస్తే హయ్యర్ రెఫరల్ ఆసుపత్రులపై ఒత్తిడి తగ్గడమే కాకుండా ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలకు నమ్మకం కలుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న 7 వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో మెరుగైన వైద్య సేవలు అందాల్సిన అవసరం ఉందన్నారు. వైద్యవిధానం పరిషత్ ఆసుపత్రులలో ప్రసవాలు జూలైలో 47 నుంచి సెప్టెంబర్ 74 కు చేరాయని, తిరుమలాయపాలెం, నేలకొండపల్లి ఆసుపత్రిలో మంచి ఫలితాలు వచ్చాయని, కల్లూరు, వైరా, సత్తుపల్లి , పెనుబల్లి, మదిర ఆసుపత్రులలో ఆశించిన పురోగతి లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. 10మంది గైనకాలజిస్టులు ఉన్నప్పటికీ కేవలం 74 ప్రసవాలు మాత్రమే జరగడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏఎన్‌సీ రిజిస్ట్రేషన్ నమోదు కూడా తగ్గుతుందని కలెక్టర్ తెలిపారు.ఆశాకార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ గర్భిణీ మహిళలను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్నవసతులను వినియోగించుకుంటూ ప్రసవాలసంఖ్య పెంచాలన్నారు. ప్రతి ఆసుపత్రి పరిధిలో వైద్య అధికారులతో సమావేశం నిర్వహించాలని, ప్రతి ఏరియాలో ఆనెల ఎన్నిప్రసవాలు జరిగే అవకాశం ఉంటుందో వివరాలు అందుబాటులో ఉండాలన్నారు.

మన పనితీరు బాగాలేదని అర్థం

ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యం కోసం రావడం లేదంటే మన పనితీరు బాగా లేదని అర్థమన్నారు. వైద్యవిధాన ఆసుపత్రులలో నెలకు కనీసం 200 ప్రసవాలు జరగాలని, ఆ దిశగా వైద్యఅధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీసీహెచ్ఎస్ రాజశేఖర్, పాలేరు నియోజకవర్గం ప్రత్యేక అధికారి రమేష్, సూపరింటెండెంట్లు, సంబంధిత వైద్య అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బూట్లు పంపిణీ



తిరుమలాయపాలెం, అక్టోబరు16(ఆంధ్రజ్యోతి): మండలంలోని పిండిప్రోలు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పీఎస్ఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో అందించిన షూలను విద్యార్థులకు అందించారు. గ్రామమాజీ ఉపసర్పంచ్ ఎస్. ఉపేందర్ అందించారు. ఈకార్యక్రమంలో ఊడుగు ఉపేందర్, వీరయ్య, ఎస్ఎంసీ చైర్మన్ నాగమణి పాల్గొన్నారు.

పుణ్యపురంలో వైద్యశిబిరం


రోగులతో మాట్లాడుతున్న డాక్టర్ శ్రీహర్ష

వైరా, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పుణ్యపురంలో గురువారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. టీబీ ముక్త్ భారత్‌లో భాగంగా ప్రత్యేక వైద్యశిబిరాన్ని నిర్వహించి క్షయ అనుమానితులకు తెమడ, కళ్లె అలాగే బీపీ, షుగర్ ఇతర వైద్యపరీక్షలు చేసి అవసరమైన మందులను అందజేశారు. మండల వైద్యాధికారి డాక్టర్ బత్తినేని శ్రీహర్ష, సూపర్‌వైజర్ కనకధార, రవి, సునీత పాల్గొన్నారు.

ముగిసిన పోషణ్ మాసోత్సవాలు

పెనుబలి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి పాలు తాగించడం ద్వారా ఆరోగ్యవంతంగా ఎదుగుతారని ఐసీడీఎస్ చింతగూడెం, లంకపల్లి సూపర్‌వైజర్లు మల్లేశ్వరి, అనురాధ అన్నారు. గురువారం చింతగూడెం సర్కిల్ పరిధిలోని 12పంచాయతీల్లో పోషణ్ మాసోత్సవాల ముగింపు కార్యక్రమాన్ని చింతగూడెంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్లు మాట్లాడుతూ.. గతనెల 17నుంచి ఈనెల 16వతేదీ వరకు నిర్వహించిన పోషణ మాసోత్సవాల్లో అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అన్నప్రాశనలు, అక్షరాభ్యాసాలు, గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తల్లులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: ప్రతి కుటుంబం ఆరోగ్యవంతంగా ఉండేందుకు సమాజంలో పోషణపై అవగాహన పెంపొందిచడం అత్యంత అవసరమని ఐసీడీఎస్ సీడీపీఓ మెహరున్నీసా బేగం అన్నారు. పోషణ మాసంలో భాగంగా గంగారం సెక్టార్ పరిధిలోని బేతుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఆహార పదార్థాల ప్రదర్శన, ఆహార సమూహాలను ప్రదర్శించారు. గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాశన, అక్షరాభ్యాసం నిర్వహించారు. ప్రతి అంగన్‌వాడీ కేంద్రంలో పోషక మాసాన్ని నిర్వహించి గర్భిణీలు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కల్పించాలని కోరారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పౌష్టికాహారం అందుతుందని, పుట్టిన వెంటనే పిల్లలకు తల్లిపాలు పట్టించాలని కోరారు. తల్లి పాలు తాగడం వల్ల పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. గర్భిణీ స్త్రీల పోషణ స్థితిని మెరుగు పరిచినట్లయితే మన భావితరాల పిల్లలు ఆరోగ్యంగా జన్మనివ్వడం జరుగుతుందని, భావితరాల పోషణ లలోపం లేకుండా ఆరోగ్యవంతమైన తెలంగాణ ఏర్పడుతుందన్నారు. సూపర్‌వైజర్ గంగాజలం, సీహెచ్‌ఓ అన్నమ్మ, హెచ్‌ఎస్ శారారాణి, విజయకుమారి, పీబీసీ ప్రసాద్, శిరీష, విజయ్, ఏఎన్‌ఎం సరోజిని, ఆశా, పాపా, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

కల్లూరు: మండల పరిధిలోని ముచ్చవరం గ్రామలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తలపెట్టిన పోషణ్ ఆహారం మాసోత్సవం గురువారంతో ముగిసింది. చంద్రు పట్లసెక్టార్ పరిధిలోని ముచ్చవరంలో ఏర్పాటు చేసిన కారక్రమంలో ఏసీడీపీవో రత్తమ్మ మాట్లాడుతూ.. గర్భిణులు, బాలింతలు, ఆరు సంత్సవరాల పిల్లలు రక్త హినతకు గురికాకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. అదే విధంగా పిల్లల్లో మానసిక, శారీరక ఎదుగుదల కోసం మంచి అలావాట్లు, ప్రీ స్కూలు కృత్యాల కార్యక్రమం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చిన్నారులకు, పిల్లలకు సాముహిక అక్షరభ్యాసం, అన్నప్రాసన, గర్భిణీకుల సీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రుపట్ల, కల్లూరు, పేరువంచ సూపర్వైజర్లు సుజాత, సంధ్య భవాని, అంగన్వాడీ టీచర్లు, ఆశాలు, తల్లులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: ప్రభుత్వం నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలలోనే పిల్లలకు సరైన పౌష్టికాహారం అందించబడుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. గురువారం మండలంలోని రుద్రాక్షపల్లి, తోగ్గూడెం, బాసారం, కొమ్ముగూడెం, బంగ్లా బజార్ ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, మధ్యాహ్న భోజనం, మరుగుదొడ్లు, క్రీడాప్రాంగణాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఇన్నేళ్లపాటు అభివృద్ధికి నోచుకోని గూడెలలో వెలుగులు నింపుతామని, ప్రతి బిడ్డ చదువుకునేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి చొరవతో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.


చింతగూడెంలో అక్షరాభ్యాసాలు నిర్వహిస్తున్న సూపర్‌వైజర్ మల్లేశ్వరి


ముచ్చవరంలో చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న ఐసీడీఎస్ అధికారులు


చిన్నారులకు అన్నప్రాసన చేస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది


చిన్నారులతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు మట్టా దయానంద్

సత్తుపల్లిలో ఘనంగా ఆహార దినోత్సవం

సత్తుపల్లిరూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా పట్టణంలలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు జేవీఆర్ ప్రభుత్వ కళాశాల విద్యార్థులు గురువారం పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.గోపీ, వైస్ ప్రిన్సిపాల్ పీర్ సాహెబ్, వృక్షశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎస్.బాబు, తెలుగు విభాగాధిపతి డాక్టర్ పూర్ణచంద్రరావు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర పాలకులు

» సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు విష్ణువర్ధన్

పెనుబల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): సంఘటిత, అసంఘటిత రంగాల్లో కార్మిక సంఘాలు పోరాడి సాధించుకున్న చట్టాలను కేంద్రంలోని బీజేపీ నిర్వీర్యం చేస్తోందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు తుమ్మా విష్ణువర్ధన్ అన్నారు. వీఎంబంజర్‌లో సీఐటీయూ 8వ మండల మహాసభ తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ మాట్లాడారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చలమాల విఠల్‌రావు, మహిళా కన్వీనర్ ఉమ, నాయకులు గాయం తిరుపతిరావు, చిట్టిమోదుల కృష్ణయ్య, గుడిమెట్ల బాబు, మిట్టపల్లి నాగమణి, కండే సత్యం, తడికమళ్ల చిరంజీవి పాల్గొన్నారు.

320గ్రాముల గంజాయి స్వాధీనం

సత్తుపల్లిరూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గంజాయి నిరోధక చట్టంలో భాగంగా దాడులు నిర్వహించి 320గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకుని ఆరుగురిపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ తుమ్మలపల్లి శ్రీహరి గురువారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో పలు కేసులలో గంజాయి కేసులు ఉన్న జుంజునూరి సింహాద్రి (రేజర్ల), కారుమంచి రంజిత్ (తుంబూరు), సూర్యదేవర రాజేష్ (మధిర), అశోక్ (ఏలూరు)లు కలిసి గతనెలలో గంజాయి కొనుగోలు చేసేందుకు ఒడిస్సా వెళ్లారు. అక్కడ హంటల్ మధు అనే వ్యక్తి వద్ద కొంత గంజాయిని కొనుగోలు చేసి స్వగ్రామాలకు వచ్చిన తర్వాత సింహాద్రి నుంచి కేజీన్నర గంజాయిని వేంసూరు మండలం లింగపాలెంకు చెందిన సింగపోగు శ్రీనాథ్, రాయల పవన్, రంజిత్ నుంచి అరకిలో గంజాయిని తుంబూరుకు చెందిన కారుమంచి రక్షక, మారెళ్ల స్వామిలు కొనుగోలు చేశారు. తాజాగా రేజర్లలోని స్మశాన వాటిక దాటిన తర్వాత డంపింగ్ యార్డ్ షెడ్ వద్ద సింహాద్రి, రంజిత్, శ్రీనాథ్, పవన్‌సాయి, స్వామి, రక్షకలు గంజాయి పీల్చడానికి వెళ్లగా అదే సమయంలో పెట్రోలింగ్‌లో ఉన్న సత్తుపల్లి పోలీసులను చూసి పారిపోతున్నారు. దాడిచేయగా వారివద్ద 320గ్రాముల గంజాయి, 4సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని ఆరుగురిపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి సత్తుపల్లి కోర్టులో హాజరు పరిచినట్లు సీఐ తెలిపారు.

పాల ఉత్పత్తులతో రైతుల ఆర్థికాభివృద్ధి

» జిల్లా పశువైద్యాధికారి శ్రీనివాసరావు


రైతులతో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

బోనకల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పాల ఉత్పత్తులతో రైతుల ఆర్థికాభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా పశువైద్యాధికారి బోడేపుడి శ్రీనివాసరావు సూచించారు. మండలంలోని రాయనపేట, బోనకల్ గ్రామాల్లో గురువారం ఆయన ఇందిరా డెయిరి కింద పంపిణీ చేసిన పాడి గేదెలను చూశారు. రైతులకు పలు పాల ఉత్పత్తులకు సంబంధించి పలు సూచనలు చేశారు. ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పాడి గేదెలకు గడ్డితో పాటు దాణా పెట్టాలని కోరారు. ప్రత్యేక పోషణ చేస్తే గేదెల ద్వారా మంచి ఆదాయం పొందవచ్చునని తెలిపారు. గేదెలకు వ్యాధులు రాకుండ జాగ్రత్తలు పాటించాలని, పశువైద్యాధికారుల సలహాలను తీసుకోవాలని కోరారు. అనంతరం గాలి కుంటు వ్యాధి నివారణా టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. పశువైద్యాధికారి అన్వేష్, సిబ్బంది పాల్గొన్నారు.

బీసీల ఉన్నతికి అన్నివర్గాలు కలిసిరావాలి

» బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు


మాట్లాడుతున్న నారాయణవరపు శ్రీనివాస్

సత్తుపల్లిరూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): సమాజంలో 56శాతానికి పైగా ఉన్న బీసీల ఉన్నతి కోసం అన్నివర్గాలు కలిసిరావాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్ కోరారు. ఈనెల 18న జరుగనున్న బీసీల రాష్ట్ర వ్యాప్త బంద్‌కు పిలుపునిస్తూ గురువారం సత్తుపల్లిలో సన్నాహక సమావేశం నిర్వహించారు. సమాజంలో 58శాతానికి పైగా బీసీలు ఉంటే కేవలం 10-15శాతం మాత్రమే అనుభవిస్తున్నారని, సామాజిక, రాజకీయ, విద్య రంగాల్లో కూడా సమానమైన వాటాదక్కాలని డిమాండ్ చేశారు. ఆనాడు ఎన్టీఆర్ లోకల్ బాడీ ఎన్నికలలో రిజర్వేషన్లు తీసుకొచ్చారని, ఈనాడు జనాభాగా ఉన్నప్పటికీ అధికారంలోకి ఏ రాజకీయ పార్టీ వచ్చినా బీసీల పట్ల చిన్నచూపు చూస్తున్నాయని ఆరోపించారు. అందరూ ఆత్మగౌరవంతో బ్రతకాలని, బీసీల ఉన్నతికోసం ఇచ్చిన బంద్‌కు పెద్ద ఎత్తున మద్దతు తెలిపిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్, బీఆర్‌ఎస్, టీడీపీ, బీజేపీ, సీపీఐ, సీపీఎం, జనసేన, మాల మహానాడు, ఎమ్మార్పీఎస్, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఓట్ చోరీపై మానవహారం

బోనకల్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ఓట్‌చోరిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం బోనకల్‌లో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు మాట్లాడుతూ.. ఓట్లు చోరీ చేయడం ద్వారా నరేంద్ర మోదీ అధికారంలోకి వస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, కర్నాటి రామకోటేశ్వరరావు, గాలి దుర్గారావు, చేబ్రోలు వెంకటేశ్వర్లు, బందం నాగేశ్వరరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, బీపీ నాయక్, మోర్ల వంశీ, తోటపల్లి స్వామి, పాసంగులపాటి కోటేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా అధ్యక్ష పదవికి సూరంపల్లి

కొణిజర్ల, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవికి కొణిజర్లకు చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకుడు, వైరా మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ సూరంపల్లి రామారావు గురువారం నామినేషన్ వేశారు వైరా నియోజకవర్గ స్థాయిలో జరిగిన జిల్లా అధ్యక్ష పదవికి ఎంపికలో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఏఐసీసీ అబ్జర్వర్ మహేందర్ హాజరయ్యారు. మహేందర్‌కు తన నామినేషన్ దరఖాస్తును సూరంపల్లి అందించారు. రాజకీయాల్లో అనుభవం ఉన్న తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. సూరంపల్లితోపాటు నామినేషన్ దరఖాస్తు అందించిన వారిలో కొణిజర్ల సొసైటీ వైస్‌చైర్మన్ నెల్లూరు రమేష్, వైరా మాజీ ఆత్మ కమిటీచైర్మన్ కోసూరు శ్రీను, మాజీ మార్కెట్ కమిటీచైర్మన్ బానోతు నరసింహారావు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ క్రీడల్లో మూలపోచారం విద్యార్థుల సత్తా

ఏన్కూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలస్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడల్లో ఏహెచ్‌ఎస్ మూలపోచారం విద్యార్థులు సత్తా చాటారు. అండర్ 17 బాలుర వాలీబాల్ అండర్ 14 బాలుర వాలీబాల్‌లో ప్రథమ, అండర్ 17ఖోఖోలో ద్వితీయ, అథ్లెటిక్స్‌లో అండర్17 వందమీటర్లు, 200మీటర్ల పరుగుపందంలో కే.దేవ ప్రథమ, ద్వితీయస్థానాలు, అండర్ 17లాంగ్‌జంప్‌లో ప్రథమ బి.మహేందర్, ద్వితీయస్థానం కె.దేవసాధించారని తెలిపారు. జోనల్ స్థాయి క్రీడలకు పాఠశాల నుంచి 20మంది విద్యార్థులు ఎంపికయ్యారు. ప్రతిభచాటిన వారిని ఇన్‌చార్జ్ హెచ్‌ఎం డీఎస్.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు అభినందించచారు.

పేదరికం సృజనాత్మకతకు అడ్డుకాదు: ఎమ్మెల్యే

సత్తుపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మేడలో జన్మించిన.. గుడారంలో నివసించినా.. పేదరికం సృజనాత్మకతకు అడ్డుకాదని బాల సాహితీవేత్త ఆవుల పోతురాజు నిరూపించాడని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. పోతురాజుచే రచించిన 'నాన్నే నా హీరో' గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ ప్రచురించగా ఆ పుస్తకాన్ని గురువారం సత్తుపల్లిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్‌తో కలిసి ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతూ ఇలాంటి అద్భుతమైన కథలు రాస్తూ నేటి విద్యార్థులకు పోతురాజు స్ఫూర్తిగా నిలుస్తున్నాడన్నారు. ఈ సందర్భంగా పోతురాజుతో పాటు తల్లీ తిరుపతమ్మ, ప్రోత్సహించిన తెలుగు ఉపాధ్యాయిని ఎం.రమాదేవి, ఎన్‌సీహెచ్.వెంకటాచార్యులు దంపతులు, హెచ్‌ఎం సోందు షేక్, ట్రస్ట్ నిర్వహకులు రామకృష్ణ, మధుసూదనరాజులను వారు సన్మానించారు.

రాష్ట్ర బంద్‌కు తుడుందెబ్బ పూర్తి మద్దతు

కారేపల్లి అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ బిల్లును గవర్నర్, రాష్ట్రపతి అమోదించనీ వైఖరిని నిరసిస్తూ ఈనెల 18న జరనున్న రాష్ట్ర బంద్‌కు అదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ పూర్తి మద్దుతూ ఇస్తుందని జిల్లా అధ్యక్షులు బచ్చలి వెంకటేశ్వర్లు, కల్తీ రాంప్రసాద్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ.. జీవో నెంబరు 9ఆర్డినెన్సుపై రాష్ట్ర హైకోర్టు స్టే విధంచడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రంలోని బీసీ సంఘాలు ఐక్యంగా బందుకు పిలుపు ఇచ్చాయని,బందుకు పూర్తి మద్దతూ ప్రకటించిన్నట్లు వారు తెలిపారు.

దగ్గర సాళ్ల పద్ధతిలో పత్తి దిగుబడులు అధికం

చింతకాని, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): దగ్గర సాళ్ల పద్ధతిలో పత్తి సాగు వల్ల అధిక దిగుబడులు వస్తాయని వైరా కేవీకే కోఆర్డినేటర్ టీ సుచరితదేవి అన్నారు. గురువారం మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామంలో జాతీయ పత్తి పరిశోధన సంస్థ- నాగపూర్, రాశి సీడ్ కంపెనీ ఆధ్వర్యంలో రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. రాశి స్విఫ్ట్ రకం సాలు పత్తికి అనుకూలంగా ఉంటుందని, రసంపీల్చు పురుగులను తట్టుకునే శక్తి ఎక్కువగా ఉంటుందన్నారు. అధిక సాంద్రత పత్తి సాగు వల్ల రెండవ పంట సాగు చేసుకునేందుకు అనుకూలంగా ఉంటుందన్నారు. కేవీకే సైంటిస్టులు చైతన్య, రాశి సీడ్ కంపెనీ మేనేజర్ ముక్కపాటి రమణ కుమార్, కేవీకే శ్రీనివాసరావు, నల్లజాల సత్యనారాయణ, రైతులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

» ఏఐసీసీ పరిశీలకుడు మహేంద్రన్ పిలుపు


ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

వైరా, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఏఐసీసీ పరిశీలకుడు మహేంద్రన్ పిలుపునిచ్చారు. ఏఐసీసీ సంఘటన్ సృజన్ అభియాన్‌లో భాగంగా గురువారం నియోజకవర్గ కేంద్రమైన వైరాలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి ఎన్నిక కోసం పార్టీ కార్యకర్తల అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశావాహుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నియోజకవర్గ ఇన్‌చార్జ్ రవళిరెడ్డితో కలిసి మహేంద్రన్ ప్రసంగించారు. కాంగ్రెస్ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ పిలుపు మేరకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడి ఎన్నిక కోసం నియోజకవర్గాల స్థాయిలో సమావేశాలు ఏర్పాటుచేసి కార్యకర్తల అభిప్రాయాలు సేకరిస్తున్నామని తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన నాయకులను జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక చేస్తామని పేర్కొన్నారు. అధ్యక్షుడి ఎన్నికకు గ్రామస్థాయి కార్యకర్తలు అభిప్రాయాలు తెలియజేయాలని సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా కార్యకర్తలు కృషిచేయాలని అలాగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించి సత్తా చాటాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, వైరా, కొణిజర్ల మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, వడ్డే నారాయణ, ఏదునూరి సీతరాములు, బాణోతు బాలాజీనాయక్ పాల్గొన్నారు.

మహిళలకు ఉపాధి కల్పనే ప్రభుత్వ లక్ష్యం


పారిశ్రామిక సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులు అందిస్తున్న ఎమ్మెల్యే

కల్లూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మహిళలకు జీవనోపాధి కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. కల్లూరులో గురువారం మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన కార్యాక్రమంలో మహిళా మత్స్యపారిశ్రామిక సహకార సంఘం కొత్త సభ్యులకు ఎమ్మెల్యే రాగమయి గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి ప్రసంగిస్తూ.. మత్స్య కార్మికులకు చేపల మార్కెట్ కోసం పాత బస్టాండులో స్థలంతోపాటుగా అవసరమైన సౌకర్యాలు ప్రభుత్వం తరుపున కల్పించడం జరగుతుందన్నారు. వృతిపరంగా అభివృద్ధి చెందేందుకు ఆధునీక సాంకేతిక విజ్ఞాన పరికరాలను అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. తమ ప్రభుత్వం అన్ని సామాజిక వర్గాలకు సముచిత న్యాయం కల్పిస్తుందన్నారు. వానకాలం సీజన్‌లో రైతులు పండించిన వరికి మద్దతు ధర కల్పించేందుకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించటం జరిగిందన్నారు. కల్లూరులో ఏఎంసిలో ధాన్యం నిల్వల కోసం కొత్తగా గోదాములు ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. రైతులను అదుకునేందు తమ ప్రభుత్వం రూ.1500 కోట్లతో పంటల బీమా పథకం అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఏఎంసి చైర్మన్ బాగం నీరజాదేవి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పసుమర్తి చందర్‌రావు, పొట్రు అర్జునరావు, బాగం ప్రభాకర చౌదరి, ఎఫ్‌డిఓ శివప్రసాద్, ఏనుగు సత్యంబాబు, ఎస్‌కె ఉస్మాన్, మత్స్యపారిశ్రామిక సహకార మహిళా సంఘం అధ్యక్షురాలు మేరుగు వాణి, కార్యదర్శి కస్తూరి పాల్గొన్నారు.

కష్టపడే వారికే పదవులు: రాందాస్ నాయక్


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్

ఏన్కూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీలో కష్టపడే వారికే పదవులు దక్కుతాయని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాసనాయక్ అన్నారు. గురువారం స్థానిక కమ్మవారి కళ్యాణ మండపంలో డీసీసీ అధ్యక్షుడు ఎంపికపై ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. డీసీసీ అధ్యక్షుల ఎన్నికకు కాంగ్రెస్ పార్టీఅధినేత రాహుల్‌గాంధీ కొత్తవిధానానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ మేరకే అధ్యక్షుల ఎన్నిక జరుగుతుందన్నారు. నిర్భయంగా తమ అభిప్రాయాలను ఎన్నికల పరిశీలకులకు తెలపాలన్నారు. దీని వల్ల కష్టపడే వారికే మేలు జరుగుతుందన్నారు. అనంతరం డీసీసీ అధ్యక్షులు ఎన్నికల ఇన్‌చార్జ్ మహీంద్రనాద్, రవళిరెడ్డిలకు కార్యకర్తలు తమ అభిప్రాయాలను తెలిపారు. డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఏన్కూరు, జూలూరపాడు, కారేపల్లి మండలాల అధ్యక్షులు స్వర్ణ నరేంద్రకుమార్, మంగిలాల్, చంద్రప్రకాష్, ఏఎంసీచైర్మన్ గుగులోత్ లచ్చిరాంనాయక్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మేడా ధర్మారావు పాల్గొన్నారు.

మునిసిపాలిటీలో అవినీతిపై సమగ్ర విచారణ చేయాలి


కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న భూక్యా వీరభద్రం

వైరా, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): వైరా మునిసిపాలిటీలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ చేయాలని, బాధ్యులైన అధికారులు, ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం సీపీఎం ఆధ్వర్యంలో మునిసిపాలిటీ కార్యాలయం ముందు ఆందోళన చేశారు. దుర్వినియోగమైన నిధులను అవినీతి అధికారులు, ఉద్యోగుల నుంచి రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం డివిజన్, పట్టణ కార్యదర్శులు భూక్యా వీరభద్రం, చింతనిప్పు చలపతిరావు ఆధ్వర్యంలో ఆందోళన అనంతరం మునిసిపల్ కమిషనర్ గురులింగంకు ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా భూక్యా వీరభద్రం మాట్లాడుతూ మునిసిపాలిటీలో జరిగిన అవినీతిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ఏడు సంవత్సరాల కాలంలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ చేయాలని కోరారు. నాయకులు సుంకర సుధాకర్, మచ్చా మణి, హరి వెంకటేశ్వరరావు, పైడిపల్లి సాంబశివరావు, కొంగర సుధాకర్, షేక్.నాగూల్‌పాషా, కురుగుంట్ల శ్రీనివాసరావు, రుద్రాక్షల నర్సింహాచారి పాల్గొన్నారు.

బీజేపీ బీసీలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది

సత్తుపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కేంద్ర క్యాబినెట్ మొదలు పార్టీ పదవుల్లోనూ బీసీలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చింది బీజేపీ నేనని ఆపార్టీ పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఈవీ.రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావులు అన్నారు. గురువారం స్థానిక ఎన్టీఆర్ నగర్ లోని పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఈనెల 18వ తేదీన బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త బంద్‌కు బీజేపీ సంపూర్ణ మద్దతు ప్రకటింస్తుందని తెలిపారు. షెడ్యూల్‌లో పొందుపరచకుండా అమలుకాదనే విషయం తెలిసీ కూడా బీసీల ఎదుట కాంగ్రెస్ డ్రామా ఆడుతుందని, ఈ విషయాన్ని బీసీలు ఇప్పటికైనా గ్రహించాలని కోరారు. కాంగ్రెస్ మాదిరి కాకుండా శాస్త్రీయబద్ధమైన రిజర్వేషన్ల కోసం రాష్ట్ర బీజేపీ నాయకత్వం కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతుందని, అశాస్త్రీయ పద్దతిలో ప్రకటనలు చేసి కోర్టుల ఎదుట బీజేపీ దోషజగా నిలబడదని స్పష్టం చేశారు. రేపు జరిగే బీసీ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.



ఇంటి బిల్లు కోసం మంత్రికి దివ్యాంగుడి వినతి

ముదిగొండ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ముదిగొండ మండలం బాణాపురం గ్రామానికి చెందిన తోట దాసు అతని భార్య పేరు మీద ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా స్లాబ్ వరకు ఇంటి నిర్మాణం చేపట్టినప్పటికీ బిల్లు రాలేదని గురువారం రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మొరపెట్టుకున్నాడు. తాను దివ్యాంగుడినని, ఇద్దరు పిల్లలు, భార్య పోషణ భారంగా ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఇల్లు మొదలుపెట్టానని, ఇంతవరకు బిల్లు రాలేదని ఆవేదన వ్యక్తం చేశాడు. స్పందించిన మంత్రి పొంగులేటి అతను ఎవరు, ఏం చేస్తుంటావని కుటుంబ వివరాలు అడిగి తెలుసుకుని తాను ఖమ్మం రాగానే క్యాంపు కార్యాలయానికి వచ్చి కలవమని సూచించారు. తన ఆవేదనను వ్యక్తం చేసిన వెంటనే మంత్రి పొంగులేటి స్పందించటం పట్ల దాసు ఆనందం వ్యక్తం చేశాడు.

నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

తల్లాడ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామంలో శుక్రవారం ఎల్వీప్రసాద్ ఐ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్టు తల్లాడ మండల ఇన్‌చార్జి వినోద తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 9గంటలనుంచి ఈ శిబిరం ప్రారంభమవుతుందని, శిబిరంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోళ్లు అందించడం జరుగుతుందని తెలిపారు. అన్నారుగూడెం గ్రామ పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని కోరారు.

సీతారామ ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్‌పై సమీక్ష

కల్లూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కల్లూరులోని సబ్‌కలెక్టర్ కార్యాలయంలో గురువారం సీతారామ ప్రాజెక్టు పురోగతిపై పలు మండలాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, సబ్‌కలెక్టర్ అజయ్‌యాదవ్‌లు కల్లూరు డివిజన్ పరిధిలో సీతారామ ప్రాజెక్టు లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వహణ, నీటి సరఫరాపై, మ్యాప్ నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా అటవీశాఖ, రెవిన్యూ శాఖల అధికారులతో సమీక్షించారు. రైతులకు ఇబ్బందులు ఎదురు కాకుండా అధికారులు సమన్వయంతో వ్యవహరించాలన్నారు.